# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | మంగళవారం 29 సెప్టెంబర్ , | పేజీలు:12 | వెల:10రూ/-


## బంగాళాఖాతంలో వాయుగుండం..

కోస్తా, రాయలసీమకు వాన ముప్పు

గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం

రానున్న 72 గంటల్లో బంగ్లాదేశ్ వైపు తీరం దాటే సూచన

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



## పుట్టిన బిడ్డకు
# బంగారు కానుక

నవజాత శిశువులకు

గోల్డ్ రింగ్.. సీఎం విజయ్ మాస్టర్ ప్లాన్!



మదురై: పుట్టిన ప్రతి బిడ్డకు జీవితాంతం గుర్తుండిపోయేలా ఓ బంగారు కానుక.. తమిళనాడు ప్రభుత్వం కీలక సంక్షేమ పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ సోమవారం మదురైలోని ప్రభుత్వ రాజాజీ ఆసుపత్రిలో 'థాయ్‌మామన్ థంగా మోతిరం తిట్టం' (ను ప్రారంభించారు. ఈ పథకం కింద అర్హత కలిగిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన నవజాత శిశువులకు ఒక గ్రాము, 22 క్యారెట్ల బంగారు ఉంగరం అందించ నున్నారుపథకం ప్రారంభోత్సవంలో సీఎం విజయ్ స్వయంగా కొంతమంది శిశువులను ఎత్తుకుని వారికి బంగారు ఉంగరాలను అందించారు. తొలి దశలో సుమారు 1.28 లక్షల ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ప్రతి ఉంగరానికి ప్రత్యేక సీరియల్ నంబర్‌ను కేటాయించి, ట్యాంపర్ ప్రూఫ్ ప్యాకేజింగ్‌లో అందించేలా ఏర్పాట్లు చేశారు. ఈ పథకం కేవలం బంగారు ఉంగరం ఇవ్వడానికే పరిమితం కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించడం, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. అర్హత కలిగిన లబ్ధిదారులకు ఈ ప్రయోజనం జూన్ 22, 2026 నుంచి జన్మించిన శిశువులకు వర్తించేలా ప్రభుత్వం ప్రకటించిందిఈ పథకానికి తమిళనాడు ప్రభుత్వం ఏడాదికి రూ.755.83 కోట్ల బడ్జెట్ కేటాయింపు చేసింది. పూర్తి స్థాయిలో సంవత్సరానికి సుమారు 4.41 లక్షల ఒక గ్రాము బంగారు ఉంగరాలను అందించేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. 'థాయ్‌మామన్' అంటే మేనమామ అనే తమిళ సంప్రదాయ భావనకు అనుగుణంగా ఈ పథకానికి పేరు

వివరాలు2లో..

# వ్యవస్థపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- ఢిల్లీ-ఎన్సీఆర్‌లో అత్యాచారాలపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ
- మహిళల భద్రత, అధికారుల వైఫల్యాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం
- కల్కాజీ పార్క్, కదులుతున్న బస్సులో జరిగిన ఘటనలను ప్రస్తావించిన ధర్మాసనం
- నేరాల నివారణలో జవాబుదారీతనం ఉండాలని స్పష్టీకరణ
- గౌరవంగా జీవించే హక్కుకు భంగం కలుగుతోందని కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ప్రాంతం (ఢిల్లీ-ఎన్సీఆర్)లో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న లైంగిక దాడుల ఘటనలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసులను సుమోటోగా స్వీకరించి, ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) నమోదు చేయాలని నేడు ఆదేశించింది. జస్టిస్ జె.బి. పార్థీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కల్కాజీ మందిర్ సమీపంలోని పార్కులో

వివరాలు2లో..

# హామీ నెరవేర్చిన మంత్రి లోకేశ్



- 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో 372 మందికి పట్టాల పంపిణీ
- కుంచనపల్లిలో లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన మంత్రి నారా లోకేశ్
- నియోజకవర్గంలో 80 శాతం పట్టాల సమస్య పరిష్కారమైందన్న మంత్రి
- రెండు విడతల్లో రూ.2 వేల కోట్ల విలువైన భూములకు శాశ్వత హక్కులు
- ఎన్నికల హామీ మేరకు దీర్ఘకాలిక సమస్యకు లోకేశ్ పరిష్కారం

మంగళగిరి (గుంటూరు) : మంగళగిరిలో 80 శాతం ఇళ్ల పట్టాల పంపిణీ పూర్తయిందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. సోమవారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం నిర్వహించారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్ లో జరిగిన ఈ పట్టాల పంపిణీలో లోకేష్ పాల్గొన్నారు. 372 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను లోకేష్ చేతులమీదుగా అందించారు. దీర్ఘకాలంగా

వివరాలు2లో..

## యూపీఐ ఛార్జీలపై
# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




2 లో

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై దానం ధీమా

ఈసీని వాడుకుని బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని విమర్శ

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్

ఉపఎన్నికలో పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన దానం



2 లో

## టివికె ఎమ్మెల్యేపై పిటిషన్ తిరస్కరణ



చెన్నై : ఒక్క ఓటుతో గెలిచిన తిరుపత్తూరు టివికె ఎమ్మెల్యే ఆర్.శ్రీనివాస సేతుపతికి వ్యతిరేకంగా దాఖలైన ఎన్నికల పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు సోమవారం తిరస్కరించింది. తమిళనాడులో తిరుపత్తూరు పేరుతో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండటంతో తాను ఎన్నికల్లో ఓడిపోయానని డిఎంకె అభ్యర్థి, మాజీ మంత్రి కె.ఆర్.పెరియకరుప్పన్ దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌ను

వివరాలు2లో..

# ఉగ్రరూపం దాల్చిన గోదావరి

పోలవరం:ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద కారణంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల పరిధిలోని చింతూరు ఏజెన్సీ ప్రాంతం చిగురుటాకులావ ణికిపోతోంది. గోదావరి, శబరి నదులలో నీటిమట్టం ప్రమాదకరస్థాయికి చేరుకుంది. ఏజెన్సీ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు ముంపు ముప్పు అంచున ఉండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైందికూనవరం ప్రాంతం వద్ద గోదావరి నీటి మట్టం ఇప్పటికే 43.5 అడుగులకు చేరుకుంది. ఇహనో ఇప్పుడో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారుచింతూరు వద్ద ప్రవహిస్తున్న శబరి నది నీటి మట్టం 37.5 అడుగులకు చేరింది. వరద ఉధృతి కారణంగా ఏజెన్సీ వ్యాప్తంగా రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మురుమూరు ప్రాంతంలోని ప్రధాన రహదారిపైకి పెద్ద ఎత్తున వరద నీరు చొచ్చుకురావడంతో భద్రాచలం వైపు వెళ్లే వాహనాల రాకపోకలు పూర్తిగా

వివరాలు2లో..



## ఎల్‌నినో ఎఫెక్ట్.. తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్: తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కన్నా మూడు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సాధారణం కన్నా నాలుగు డిగ్రీలు అధికంగా ఉన్నాయి. నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో



## "కేతన్‌కు పట్టిన గతే నీకూ పడుతుంది".. ప్రత్యక్ష సాక్షి వాంగ్మూలం



పుణ:పుణెలో సంచలనం సృష్టించిన కేతన్ అగర్వాల్ హత్య కేసు కు సంబంధించిన ఛార్జ్‌షీట్‌లో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. కేతన్‌ను చేతన్ కోట అంచుపై నుంచి తోసేయడం తాను చూశానని ఓ ప్రత్యక్ష సాక్షి చెప్పారు. సాక్షి తెలిపిన వివరాల ప్రకారం.. "నేను నా స్నేహితుడి కుటుంబంతో కలిసి లోహ్‌గఢ్ కోట చూడడానికి వెళ్లాను. మెట్లు ఎక్కుతున్న సమయంలో కేతన్, సియా గోయల్ మా ముందు నుంచే నడుచుకుంటూ

వివరాలు2లో..

## బంగాళాఖాతంలో వాయుగుండం..

బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసిందిమయన్మార్, అండమాన్ దీవుల సమీపంలో ఏర్పడిన ఈ వాయుగుండం, ప్రస్తుతం అండమాన్‌లోని మాయాబందర్‌కు 580 కిలోమీటర్ల దూరంలో తూర్పు-ఈశాన్య దిశలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయవ్య దిశగా బంగ్లాదేశ్ వైపు కదులుతోంది. రానున్న 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా బలపడి, సుమారు 72 గంటల్లో బంగ్లాదేశ్ తీరాన్ని తాకవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారఈ వాయుగుండం ప్రభావంతో ప్రభావిత ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవలే ఉత్తరాంధ్ర తీరంలో కళింగపట్నం వద్ద ఒక తీవ్ర వాయుగుండం తీరం దాటడంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలతో పంట నష్టం జరిగిన నేపథ్యంలో తాజా హెచ్చరిక ప్రాధాన్యత సంతరించుకుంది.

# హామీ నెరవేర్చిన మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న లబ్ధిదారులకు శాశ్వత పట్టాలను పంపిణీ చేశారు. మిగిలిన కేంద్ర ప్రభుత్వ భూముల సమస్యల పరిష్కారానికి సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రూ.2 వేల కోట్ల విలువైన భూములను పేదలకు అందించామని తెలిపారు. 5,636 మందికి ఇప్పటికే ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ .... 2019 ఎన్నికల్లో మంగళగిరిలో ఓడిపోయినప్పుడు తాను కుంగిపోలేదని.. మరోసారి ఇక్కడే గెలవాలని పట్టుదలతో ముందుకెళ్లానని స్పష్టం చేశారు. పట్టాల సమస్య పరిష్కరిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదలతో పనిచేస్తున్నామన్నారు. త్వరలో విజయవాడలో 24 వేల ఇళ్ల పట్టాలు అందిస్తామని అన్నారు.



మంగళగిరిలో త్వరలో 100 పడకల ఆస్పత్రిని పూర్తి చేస్తామని వివరించారు. 2029లోపు మంగళగిరిలో గ్యాస్, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్‌లను అందిస్తామని చెప్పారు. దేశంలోనే ఏ పాఠశాల లేని విధంగా నిడమర్రు స్కూల్‌ను తీర్చిదిద్దామని ఉద్ఘాటించారు. నిడమర్రు స్కూల్ తరహాలో మిగతా స్కూళ్లను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తొలి విడతలో 3,002 మందికి పట్టాలను పంపిణీ చేశామని మంత్రి లోకేష్ అన్నారు. రెండో విడతలో 2,634 మందికి పట్టాలు అందజేశామని చెప్పారు. మొదటి రెండు విడతల్లో దాదాపు రూ.2 వేల కోట్ల విలువైన భూములకు ఉచిత శాశ్వత పట్టాలను పంపిణీ చేసినట్లు వివరించారు. అటవీ, ఇరిగేషన్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ భూముల్లో నివసిస్తున్న పేదలకు హక్కులు కల్పించే చర్యలు చేపట్టామని అన్నారు. వివిధ శాఖల సమన్వయంతో భూముల సమస్యలను పరిష్కరించి పట్టాల పంపిణీని చేపట్టామని మంత్రి లోకేష్ ప్రసంగించారు.

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి

మొదటి పేజి తరువాయి

నిలిచిపోయాయి. అలాగే చింతరేవుపల్లి వద్ద రోడ్డుపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పలు గిరిజన గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. చింతూరు వద్ద జాతీయ రహదా పైకి వరద నీరు ప్రవహిస్తుండటంతో ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయిఈ వరదలకు ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం తదితర ప్రాంతాలలో వందలాది ఎకరాల మిర్చి పంట నీట మునిగింది. ఇక ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలలో ప్రభుత్వం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించింది. బాధితులకు ఆహారం, తాగునీరు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## వ్యవస్థపై సుప్రీంకోర్టు ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం, కదులుతున్న స్లీపర్ బస్సులో మరో బాలికపై లైంగిక దాడి వంటి ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది.జాతీయ రాజధాని ప్రాంతంలో వరుసగా జరుగుతున్న లైంగిక దాడులు, మహిళల భద్రతకు సంబంధించి శాంతిభద్రతల యంత్రాంగం, ప్రభుత్వ అధికారుల పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. గౌరవంగా, ఎలాంటి భయం లేకుండా జీవించే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులో అంతర్భాగమని గుర్తుచేసింది. బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందని వ్యాఖ్యానించిందిపార్కులు, రోడ్లు, బస్సులు, మెట్రో స్టేషన్లు, సబ్‌వేలు వంటి బహిరంగ ప్రదేశాల్లో సరైన లైటింగ్, నిఘా, పెట్రోలింగ్ లేకపోవడం వంటి నివారించదగిన పరిపాలనా లోపాల వల్ల అవి ప్రమాదకర ప్రాంతాలుగా మారడాన్ని అనుమతించలేమని కోర్టు స్పష్టం చేసింది. నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ, బలహీన వర్గాల రక్షణ బాధ్యతలున్న వారిపై జవాబుదారీతనాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పింది. ఈ విషయంలో అధికారుల నుంచి నిర్దిష్టమైన స్పందన అవసరమని పేర్కొందిసుప్రీం దృష్టికి వచ్చిన ఘటనలు ఇవే.ఢిల్లీలోని కల్కాజీ మందిర్ సమీపంలోని పార్కులో 17 ఏళ్ల బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం ఘటన సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. సెప్టెంబర్ 22న తన స్నేహితుడితో కలిసి పార్కుకు వెళ్లిన బాలికను, పోలీసులమని చెప్పి ముగ్గురు నిందితులు బెదిరించారు. వారి మొబైల్ ఫోన్లు లాక్కుని, బాలికను పార్కులోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఇద్దరు అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితుల్లో ఒకడైన ఆసిఫ్ తుపాకీతో బెదిరించినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఎన్‌కౌంటర్ అనంతరం ఆసిఫ్‌ను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారుఇదే క్రమంలో గ్రేటర్ నోయిడా-ఢిల్లీ ప్రాంతంలో కదులుతున్న స్లీపర్ బస్సులో 16 ఏళ్ల బాలికపై జరిగిన లైంగిక దాడిని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురికి చెందిన బాలిక, ఆగస్టులో తన స్టాప్ మిస్ అవడంతో ఓ స్లీపర్ బస్సు ఎక్కింది. బస్సు డ్రైవర్, కండక్టర్ ఆమెపై అత్యాచారం చేసి, ఢిల్లీలోని కశ్మీరీ గేట్ వద్ద వదిలి వెళ్లిపోయారు.ఈ ఘటనపై పోలీసులు డ్రైవర్, కండక్టర్‌ను అరెస్టు చేసి బస్సును స్వాధీనం చేసుకున్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ) కూడా ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ తీవ్రమైన ఘటనల నేపథ్యంలో, సర్వోన్నత న్యాయస్థానం సుమోటోగా జోక్యం చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై త్వరలో విచారణ జరగనుంది.

## పుట్టిన బిడ్డకు బంగారు కానుక

మొదటి పేజి తరువాయి

పెట్టారు. నవజాత శిశువును కుటుంబంలోకి ఆహ్వానించే సందర్భంలో బంగారు కానుక అందించడం ద్వారా ఈ సంప్రదాయ భావనను సంక్షేమ పథకంతో అనుసంధానించారు

## నకిలీ సర్టిఫికెట్లతో ఎంబిబిఎస్ సీట్లు - 9 మంది విద్యార్థుల అడ్మిషన్లు రద్దు ..!



వరంగల్ : నీట్ అర్హత కలిగి ఉండి 2026-27 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసానికి రిజిస్టర్ చేసుకున్న విద్యార్థుల్లో 37 మంది నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లు సమర్పించినట్టు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు. వీరిలో 9 మంది అభ్యర్థులు ఇప్పటికే యూనివర్సిటీ పరిధిలోని మెడికల్ కళాశాలల్లో సీట్లు దక్కించుకున్నట్లు గుర్తించారు. నిబంధనలను అనుసరించి నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన విద్యార్థుల సీట్లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించి ఆయా కళాశాలలకు సమాచారం అందించారునీట్ ర్యాంకు ఆధారంగా రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కోరిన యూనివర్సిటీకి ఆ శాఖ డైరెక్టర్ ఈ నెల 22న నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా ఎస్టీ కోటాలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో 37 మంది అభ్యర్థులు ఉన్నట్టుగా వెలుగు చూడటంతో వారిని అనర్హులుగా ప్రకటించారు. ఇప్పటికే వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బుక్కె విశృత్, సిద్దిపేట ఆర్‌వీఎం ఇన్‌స్టిట్యూట్‌లో ఇరుకుల హేమాద్రి, హైదరాబాద్‌లోని ఈఎస్ఐసీ మెడికల్ కళాశాలలో నేనావత్ కోవిద, నోవా ఇన్‌స్టిట్యూట్‌లో శంకరపురం రచన, ఉస్మానియా మెడికల్ కళాశాలలో మాలె సాయిహర్షిణి, వడిదె చంద్రహర్షిణి, పటాన్‌చెరు రాజరాజేశ్వరి మెడికల్ కళాశాలలో కాకి నాగశయన, టీఆర్ఆర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎం గాయత్రీచౌహాన్, కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో దేవరశెట్టి నిహాల్ సిద్ధార్థ్ పొందిన సీట్లు రద్దు చేసినట్టు యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. ఇకపై ఈ 37 మందిని ఎస్టీ క్యాటగిరీలో పరిగణించబోమని, జనరల్ క్యాటగిరీలో మాత్రమే పరిగణిస్తామని యూనివర్సిటీ స్పష్టం చేసింది. రద్దు చేసిన తొమ్మిది సీట్లను ఖాళీ సీట్లుగా ప్రకటించి మలి విడత కౌన్సెలింగ్ ద్వారా అసలైన తెలంగాణ ఎస్టీ విద్యార్థులకు మెరిట్ ప్రకారం సీట్లు కేటాయించనున్నట్టు తెలియజేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ మరింత పక్కాగా చేస్తామని అధికారులు వెల్లడించారు.

## “కేతన్‌కు పట్టిన గతే నీకూ పడుతుంది”.. ప్రత్యక్ష సాక్షి వాంగ్మూలం

మొదటి పేజి తరువాయి

వెళ్లారు. కొద్ది సేపటి తర్వాత వారి వెనక చేతన్ (జష్ట్రమ్ఖుఅ) అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు కనిపించింది. దీంతో అతడి వద్దకు వెళ్లి.. ఇంత ఎండలో హుడీ ఎందుకు వేసుకున్నావని అడిగాను. అతడు ఏమీ చెప్పకుండా అక్కడి నుంచి వెళ్లిపోయి, ఓ ఆలయం దగ్గర కూర్చున్నాడకొద్ది సేపటి తర్వాత కోట అంచు వద్ద సియా (రాఅఖు +శీఖుశ్రీ) కూర్చొని ఉండగా.. కేతన్ నిలబడి ఉండడాన్ని గమనించాను. ఆమె చేతన్‌కు వేలు చూపిస్తూ.. ఏవో సైగలు చేసింది. అనంతరం కేతన్ కాలిపై గట్టిగా తన్నింది. వెంటనే చేతన్ పరుగెత్తుకుంటూ వచ్చి.. కేతన్‌ను లోయలోకి తోసేశాడు. ఈ హఠాత్పరిణామంతో షాక్‌కు గురయ్యా. వెంటనే వారి వద్దకు వెళ్లి, అతడిని ఎందుకు తోసేశారని ప్రశ్నించా. ఈ విషయం ఎవరికైనా చెప్తే.. కేతన్‌కు పట్టిన గతే నీకూ పడుతుందని చేతన్ బెదిరించాడు. భయంతో ఇంటికి వెళ్లిపోయాను. తర్వాత ఈ హత్యపై మీడియాలో వచ్చిన కథనాలు చూసి, పోలీసులను సంప్రదించి అసలు విషయం చెప్పాను’ అని తెలిపారు.సియాకు కేతన్‌తో పెళ్లి ఇష్టం లేకపోవడంతోనే ఆమె ప్రియుడు చేతన్ సహాయంతో ఈ హత్యకు ప్రణాళిక రచించిందని పోలీసులు ధ్రువీకరించారు. నిందితులు పక్కా ప్లానింగ్‌తో ఎవరికీ అనుమానం రాకుండా కేతన్‌ను లోహ్‌గఢ్ కోటకు తీసుకువచ్చి హత్య చేశారు. నిందితులు వినియోగించిన ఆరు మొబైల్ ఫోన్లు, తొమ్మిది పెన్ డ్రైవ్‌లు, బ్యాకప్‌లు, కాల్ రికార్డులు, సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఈ కేసులో కీలక ఆధారాలు లభ్యమైనట్లు పోలీసులు వెల్లడించారు.

## యూపీఐ ఛార్జీలపై ‘సుప్రీం’ సంచలన నిర్ణయం




న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉపయోగిస్తున్న పేమెంట్స్‌పై ప్రతిపాదించిన వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. కొత్త వీణ= విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు(ాబజూతీవఎవ జశీబతీ), ప్రస్తుత దశలో మధ్యంతర స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. అదే సమయంలో ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందికొత్త విధానం ప్రకారం రూ.2,000కు మించిన నిర్దిష్ట వర్తించనుంది. ఈ విధానం అక్టోబర్ 15, 2026 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. అయితే ఇది అన్ని ఖూ× లావాదేవీలకు వర్తించదు. కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం ూవతీంశీఅ-శీ-ూవతీంశీఅ (ూ2ూ) లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయి. అలాగే రూ.2,000 వరకు ఉన్న అనేక ఎవతీఛ్ష్ఠుత్ ీఖుఅయిఙ్‌ఆశీఅం కూడా ఛార్జీల పరిధిలోకి రావుసుప్రీంకోర్టు ముందు ప్రధానంగా వీణ= విధానానికి చట్టపరమైన ఆధారం ఏమిటి, ఛార్జీలను ఏ ప్రాతిపదికన నిర్ణయించారు. కొత్త విధానం ఎలా అమలు కానుంది అనే అంశాలు చర్చకు వచ్చాయి. ఈ వివరాలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఇక ఈ కేసులో తదుపరి విచారణలో కేంద్రం సమర్పించే అఫిడవిట్ కీలకంగా మారనుంది. దీంతో ఖూ× వీణ= విధానం కొనసాగుతుందా? దాని అమలులో మార్పులు వస్తాయా? అనే అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కేంద్రం ఇప్పటికే ఖూ× వీణ=ను వినియోగదారులపై నేరుగా విధించే ఛార్జీ కాదని స్పష్టం చేసింది. అలాగే కొత్త ఫ్రేమ్‌వర్క్‌లో సుమారు 96 శాతం ఎవతీఛ్ష్ఠుత్ ఖూ× ీఖుఅయిఙ్‌ఆశీఅం ప్రభావితం కాకుండా ఉంటాయని ప్రభుత్వం తెలిపింది.

## ఎల్‌నినో ఎఫెక్ట్.. తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

మొదటి పేజి తరువాయి

35 డిగ్రీలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో 31.8 డిగ్రీలు సాధారణం కాగా.. ఆదివారం 34 డిగ్రీలు నమోదైంది. రానున్న రెండు రోజుల్లో మరో రెండు డిగ్రీలు పెరిగే అవకాశముందని.. ఎల్‌నినో (జుశ్రీ చీఱఅశీ) ప్రభావమే దీనికి కారణమని వాతావరణశాఖ తెలిపింది.

## ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం మాములుగా ఉండదు: దానం నాగేందర్

ఖైరతాబాద్ :మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్, నియోజకవర్గంలో జరగబోయే ఉపఎన్నికపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలో వచ్చే తీర్పు నిర్ణయాత్మకంగా ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మీడియా ప్రతినిధులతో మాట్లాడారుఈ సందర్భంగా దానం నాగేందర్, బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ ‘ఓట్ల దొంగతనం’ చేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఇదే జరిగిందని విమర్శించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఖైరతాబాద్ సీటు ఫలితాన్ని ఏమాత్రం ప్రభావితం చేయలేదని ఆయన స్పష్టం చేశారుసీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని దానం డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరారు.పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దానం నాగేందర్‌పై అనర్హత వేటును సుప్రీంకోర్టు సమర్థించడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ ఉపఎన్నికలో పోటీకి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన ఇప్పటికే ప్రకటించారు.

## వాడరేవు బీచ్ శుభ్రతకు మత్స్యకారుల ముందడుగు



చీరాల (బాపట్ల) : వాడరేవు బీచ్ పరిశుభ్రతకు మత్స్యకారులు, గ్రామస్తులు ముందడుగు వేశారు. సోమవారం మన వాడరేవు.. మన బాధ్యత నినాదంతో యువత బీచ్ పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. చీపుర్లతో పరిసరాలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. వినాయక నిమజ్జనాల అనంతరం పేరుకుపోయిన వ్యర్థాలను సేకరించి ట్రాక్టర్ ద్వారా తరలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామస్తులు, యువకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. బీచ్‌కు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు మత్స్యకారులు తెలిపారు. కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే కొండయ్య సూచనల మేరకు వాడరేవు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పీక్కి నారాయణ, పారా యేసుబాబుతో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

## టివికె ఎమ్మెల్యేపై పిటిషన్ తిరస్కరణ

మొదటి పేజి తరువాయి

కొట్టివేయాలని కోరుతూ టివికె ఎమ్మెల్యే దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ జి.కె.ఇలంతిరైయన్ అనుమతించారుశివగంగ జిల్లాలోని తిరుపత్తూరు నియోజకవర్గానికి చెందిన ఒక పోస్టల్ ఓటు పొరపాటున తిరుపత్తూరు జిల్లాలోని తిరుపత్తూరు నియోజకవర్గానికి పంపారని, తప్పుగా బదలీ అయిన ఓటును సరైన నియోజకవర్గానికి తిరిగి పంపలేదని డిఎంకె అభ్యర్థి పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకె అభ్యర్థి 83,374 ఓట్లు గెలుచుకోగా, టివికె అభ్యర్థి 83,375ఓట్లు సాధించడంతో ఇసి ఆయనను విజేతగా ప్రకటించింది.పిటిషనర్ పేర్కొన్నట్లుగా కేవలం నియోజకవర్గాల పేర్లు ఒకేలా ఉండటం వల్ల ఒక నియోజకవర్గం పోస్టల్ ఓట్లు మరో నియోజకవర్గానికి వెళ్లిపోయే అవకాశం లేదని, ఎందుకంటే ఎన్నికల నిబంధనల్లో పోస్టల్ బ్యాలెట్ ఏ నియోజకవర్గానికి చెందిందో నిర్ధారించేందుకు అనేక గుర్తింపు వివరాలు ఉంటాయని సీనియర్ న్యాయవాది వి. రాఘవాచారి, న్యాయవాదులు దీక్షిత గోహిల్, ప్రాంజల్ అగర్వాల్ సహాయంతో వాదనలు వినిపించారు.

# టివికె ఎమ్మెల్యేపై పిటిషన్ తిరస్కరణ

చెన్నై : ఒక్క ఓటుతో గెలిచిన తిరుపత్తూరు టివికె ఎమ్మెల్యే ఆర్.శ్రీనివాస సేతుపతికి వ్యతిరేకంగా దాఖలైన ఎన్నికల పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు సోమవారం తిరస్కరించింది. తమిళనాడులో తిరుపత్తూరు పేరుతో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండటంతో తాను ఎన్నికల్లో ఓడిపోయానని డిఎంకె అభ్యర్థి, మాజీ మంత్రి కె.ఆర్.పెరియకరుప్పన్ దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌ను కొట్టివేయాలని కోరుతూ టివికె ఎమ్మెల్యే దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ జి.కె.ఇలంతిరైయన్ అనుమతించారుశివగంగ జిల్లాలోని తిరుపత్తూరు నియోజకవర్గానికి చెందిన ఒక పోస్టల్ ఓటు పొరపాటున తిరుపత్తూరు జిల్లాలోని తిరుపత్తూరు నియోజకవర్గానికి పంపారని,

తప్పుగా బదలీ అయిన ఓటును సరైన నియోజకవర్గానికి తిరిగి పంపలేదని డిఎంకె అభ్యర్థి పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకె అభ్యర్థి 83,374 ఓట్లు గెలుచుకోగా, టివికె అభ్యర్థి 83,375ఓట్లు సాధించడంతో ఇసి ఆయనను విజేతగా ప్రకటించింది.పిటిషనర్ పేర్కొన్నట్లుగా కేవలం నియోజకవర్గాల పేర్లు ఒకేలా ఉండటం వల్ల ఒక నియోజకవర్గం పోస్టల్ ఓట్లు మరో నియోజకవర్గానికి వెళ్లిపోయే అవకాశం లేదని, ఎందుకంటే ఎన్నికల నిబంధనల్లో పోస్టల్ బ్యాలెట్ ఏ నియోజకవర్గానికి చెందిందో నిర్ధారించేందుకు అనేక గుర్తింపు వివరాలు ఉంటాయని సీనియర్ న్యాయవాది వి. రాఘవాచారి, న్యాయవాదులు దీక్షిత గోహిల్, ప్రాంజల్ అగర్వాల్ సహాయంతో వాదనలు వినిపించారు.

# తెలంగాణ అస్తిత్వం అంటే అమరవీరులు మాత్రమే

## -ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 27:**




తెలంగాణ అస్తిత్వం అంటే అమరవీరులు మాత్రమేనని, కేసీఆర్ కాదని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఆదివారం సీఎల్పీ మీడియా సెంటర్ వేదికగా ఆయన బీఆర్ఎస్‌పై తీవ్రంగా మండిపడ్డారు. చావు నోట్లో కేసీఆర్ తలకాయ పెడితే తెలంగాణ వచ్చిందనేది అబద్ధమని చెప్పారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ ఎక్కడ తలకాయ పెట్టినా ఉపయోగం ఉండదని విమర్శించారు. తెలంగాణ అంటే తామే అన్న కల్వకుంట్ల కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి పాతాళానికి తొక్కారన్నారు. అలాగే ఈ సెప్టెంబర్‌లోనే రేవంత్ అడుగు సిరిసిల్లలో పడబోతోందని తెలిపారు.

బంధువులు, అనుచరులతో కేసీఆర్ నిర్మించుకుంటున్న సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ కేటీఆర్‌ను తీవ్రంగా విమర్శించారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తానని చెప్పి.. కేటీఆర్ తెలంగాణ ద్రోహిగా మారారని ధ్వజమెత్తారు. 'కేటీఆర్ మమ్మల్ని బెదిరిస్తావా..? ముందు నీ భవిష్యత్తు చూసుకో. రెండేళ్లే కాదు ఇరవై ఏళ్ల తరువాత కూడా మీ పార్టీ అధికారంలోకి రాదు'అంటూ ఆయన ఫైరయ్యారు. బీఆర్ఎస్ నాయకులు అవినీతితో సంపాదించిన డబ్బుతో విష ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో దళితుణ్ని సీఎం చేస్తానన్న కేసీఆర్.. గెలిచిన తరువాత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దళితులకు భూమి ఇవ్వకపోగా.. వారికి ఇందిరమ్మ ఇచ్చిన భూములను బీఆర్ఎస్ నేతలు లాక్కున్నారని మండిపడ్డారు. అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు.. ఇలా వేటినీ వదలకుండా బీఆర్ఎస్ నాయకులు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. అలాంటి కోట్ల రూపాయల విలువ చేసే భూములను హైడ్రా విముక్తి చేసిందని చెప్పారు. భూములను ఆక్రమించుకున్న తెలంగాణ ద్రోహులను కేసీఆర్ పక్కన పెట్టుకుని తిరుగుతున్నారని ఆయన విమర్శించారు.

# తార్నాక లో సేవ పక్వాడ



**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28**

సేవా పక్వాడలో భాగంగా బీజేపీ నాయకులు మాదల రాధాకృష్ణ ఆధ్వర్యంలో తార్నాక లోని నాగార్జున నగర్ లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినమైన సెప్టెంబర్ 17 నుండి మహాత్మా గాంధీ, జయంతి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా 15 రోజుల నిర్వహించే సేవా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతకు ప్రాధాన్యం కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోపాటు పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడం, నీటి వనరులను శుభ్రంగా ఉంచడం, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. తార్నాక బిజెపి అధ్యక్షుడు కరుణాకర్, బీజేపీ నాయకులు శ్రీరామ్ వెంకట్,దేవా, కృష్ణ గౌడ్, అనూష, దేవా, సత్య, రవి,మోహన్ కృష్ణ, మహేష్, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఖైరతాబాద్ ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయి: దానం నాగేందర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**



ఖైరతాబాద్ ఉప ఎన్నికపై దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని స్పష్టం చేశారు. ఈరోజు సోమవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో.. అలా రిజల్ట్స్ ఉంటాయని కుండ బద్దలు కొట్టారు.

**బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతోంది..**

బీజేపీ సీఈసీని అడ్డంపెట్టుకొని ఓటు చోరీకి పాల్పడుతోందని దానం నాగేందర్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఓటు చోరీతోనే గెలిచారని ఆరోపణలు చేశారు. ఓటు చోరీకి పాల్పడకపోతే కిషన్‌రెడ్డి అసలు గెలిచేవారే కాదని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొనైనా జ్ఞనేశ్ కుమార్‌ను తొలగించాలని దానం నాగేందర్ కోరారు.

# నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి



**న్యూ ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28 :**

తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి సుప్రీం కోర్ట్ జస్టిస్ నరసింహ ధర్మాసనం ఇవాళ విచారించి డిస్మిస్ చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారమే నిబంధనలు అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నాలుగేళ్ల విద్యాభ్యాసం నిబంధనను సవాల్ చేసిన పిటిషన్ ను సుప్రీమ్ కోర్టు కొట్టివేసింది. లోకల్ రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి నిబంధన ను సమర్థించింది.

రూల్ ఏకపక్షంగా ఉందన్న వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం తిరస్కరించింది ఎంబీబీఎస్ అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే లోకల్ రిజర్వేషన్ వర్తిస్తుందని రాష్ట్రపతి ఉత్తర్వులను సుప్రీమ్ కోర్ట్ సమర్థించింది.

# భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కన్వీనర్‌గా రాపోలు సంతోష్,

## కో-కన్వీనర్‌గా పొన్న రమేష్ నియామకం



భారతీయ జనతా పార్టీ
నల్లగొండ జిల్లా

Dr. Nagam Varshith Reddy
District President
Cell: 9963424184

తేది:28/09/2026

Nalgonda District Cells Appointments

**Divyang Cell**

As Per the directions of BJP State President, Ex MLC, Sri N. Ramchander Rao Garu the Convenor's & Co- Convenor's for the BJP Nalgonda District have been appointed.

| S.No | Name | Designation | Contact No |
|---|---|---|---|
| 1 | Rapolu Santhosh | Convener | 8309825314 |
| 2 | Ponna Ramesh | Co Convener | 9494352876 |

Dr. Nagam Varshith Reddy
District President
Cell: 9963424184

**నల్గొండ, ట్రైనెట్ న్యూస్ 28:**

భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కన్వీనర్‌గా రాపోలు సంతోష్, కో-కన్వీనర్‌గా పొన్న రమేష్‌లను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల కాపీని రాష్ట్ర కో-కన్వీనర్ గాలి ప్రభాకర్ చేతుల మీదుగా బిజెపి జిల్లా కార్యాలయంలో అందుకున్నారు.



ఈ సందర్భంగా గాలి ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అన్ని జిల్లాల కన్నా అత్యధిక జనాభా కలిగిన జిల్లా దివ్యాంగుల జిల్లా నల్లగొండ అని పేర్కొన్నారు . జిల్లావ్యాప్తంగా దివ్యాంగుల అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పుడకప్పుడు స్పందిస్తూ పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా రాపోలు సంతోష్ మాట్లాడుతూ.. "నా మీద గౌరవంతో నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డికి, రాష్ట్ర కో-కన్వీనర్ గాలి ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# 2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో ప్రతి గడపకు తాగునీటి కనెక్షన్!

## భూగర్భ డ్రైనేజి, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్ కూడా పూర్తి చేస్తాం

**-వచ్చే ఏడాది వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం**
**-స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి**
**-మూడో విడత పట్టాల పంపిణీలో మంత్రి నారా లోకేష్-**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 28:**



మంగళగిరిలో 2029 ఎన్నికల లోపు ప్రతి గడపకి తాగునీటి కనెక్షన్, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్, భూగర్భ డ్రైనేజి పూర్తిచేసే బాధ్యత నేను తీసుకుంటా, ఆనాడు ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నానని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి రీశ్రీనివాస కన్వెన్షన్స్ లో మన ఇల్లు -- మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా 372మందికి శాశ్వత పట్టాలు, పిఎంఎవై మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రి ఇక్కడ ప్రజల దశాబ్దాల కల. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎవ్వరూ ఊహించని రీతిలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వచ్చే సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రజలకి అంకితం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. మహానాడు కట్టకి రిటైనింగ్ వాల్, భూగర్భ డ్రైనేజి, తాగునీటి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కావాలని ఎన్నికల సమయంలో అడిగారు. వాటిని ప్రణాళికా బద్ధంగా చేపట్టి, పూర్తి చేస్తాం అని చెప్పారు

**రూ.2వేల కోట్ల ఆస్తి పంపిణీ చేశాం**

2019 ఎన్నికల సమయంలో అనేకమంది నాయకులు మంగళగిరి ప్రజల ఇంటిపట్టాల సమస్యపై హామీ ఇవ్వాలని నన్ను కోరారు. ఆనాడు సమస్య అర్థం కాకపోవడంతో నేను హామీ ఇవ్వలేకపోయా. గత ఎన్నికల్లో గడపగడపకు వచ్చినపుడు దశాబ్దాలుగా ఇక్కడే జీవిస్తున్న వారితో మాట్లాడాక సమస్య అర్థమైంది. సొంత ఇల్లు ఒక ఎమోషన్. కుటుంబమంతా చెమటోడ్చి కష్టపడి ఇల్లు కట్టుకున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు ఆ ఇల్లు మీది కాదు, రేపు మాపో ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని ప్రతిక్షణం భయపెట్టే పరిస్థితి ఆనాడు ఉండేది. దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఆనాడు నేను హామీ ఇచ్చారు. మూడోవిడత సుమారు 400 మందికి శాశ్వత పట్టాలు కల్పిస్తున్నది మీ కూటమి ప్రభుత్వం అని మంత్రి తెలిపారు.బట్టలు పెట్టి పసుపు,కుంకుమలతో పట్టాలు ఇస్తానని ఆనాడు ఇచ్చిన హామీ ఈరోజు నిలబెట్టుకుంటున్నా. మొదటి విడతలో 3,002, రెండోవిడతలో 2,670, మూడోవిడతలో 388 పట్టాలు కలిపి మొత్తం సుమారు రూ.2వేల కోట్ల విలువ ఆస్తికి ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించింది ప్రజాప్రభుత్వం.

**రాష్ట్రానికి దిక్సూచిగా మంగళగిరి మోడల్**

మంగళగిరి మొదటిపెట్టిన ప్రక్రియ ఈరోజు యావత్ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోంది. మంగళగిరిలో పట్టాల సమస్యను నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినపుడు ఆంధ్రప్రదేశ్ లో ఈ సమస్య ఎక్కడున్నా పరిష్కరించాల్సి ఉందని ఆయన నాతో చెప్పారు. అధికారులు, నాయకుల కనీసం ఒక్క గ్లాసు మంచినీరు కూడా తీసుకోకుండా ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మేమంతా ఒక పట్టుదల, కమిట్ మెంట్ తో పనిచేస్తున్నాం. మంగళగిరిలో వేసిన పునాది ఆంధ్ర రాష్ట్రానికి దిక్సూచిగా మారింది. ఇటీవల విశాఖపట్నంలో 29వేల పట్టాలను ప్రజాప్రభుత్వం ప్రజలకు అందించింది. త్వరలో విజయవాడలో కూడా మరో 24వేలమందికి అందించబోతోంది. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారికి పేదల పట్ల ఉన్న కమిట్ మెంట్.

**దేశంలోనే ఆదర్శంగా నిడమర్రు స్కూలు**

ఇంకో పక్కన విద్యాశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చా. కానీ సొంత నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఏదోఒకటి చేయాలన్న ఉద్దేశంతో నిడమర్రు స్కూలును భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తీర్చిదిద్దటం జరిగింది. మొన్న మంగళగిరిలో ఒక కార్యక్రమానికి వెళితే నిడమర్రు స్కూలులో వారి బిడ్డకు సీటు కావాలని నాతో గొడవపడింది. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మంగళగిరి నుంచే మొదలైంది..

**నాపై ఉంచిన నమ్మకానికి రుణం తీర్చుకుంటా**

మంగళగిరి ప్రజలకి అన్ని రకాలుగా అండగా నిలబడాలి, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. 2019-24లో సొంత నిధులు ఖర్చుపెట్టి మంగళగిరి ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశా. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ పనులు మేము ఆపలేదు. ఇంకా మెరుగ్గా ముందుకు తీసుకెళ్తున్నాం. మీరు నాపై ఉంచిన నమ్మకానికి మీ రుణం తీర్చుకుంటున్నా. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ్, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, రూరల్ అధ్యక్షుడు దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం, మానవ హక్కుల కోసం కలంతో పోరాడిన మహోన్నత వ్యక్తి మహాకవి గుర్రం జాషువా

## ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**




భావకవిత్వం ఉప్పొంగుతున్న కాలంలోనే సామాజిక స్పృహను జోడించి, అణగారిన వర్గాల వేదనలను తన పద్యాలుగా మలచిన అరుదైన ప్రజాకవి గుర్రం జాషువా అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మహాకవి గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ వేడుకల్లో భాగంగా తెలుగు సాహిత్య వికాసానికి, మనుగడకు, పరిరక్షణకు విశేష కృషి చేసిన ప్రముఖ సాహితీవేత్తలు షేక్ కరీముల్లా, డాక్టర్ జాలాది విజయకుమారి, విల్సన్ రావు కొమ్మవరపు, గడ్డం ఈశ్వరమ్మలకు 'కవిసామ్రాట్ గుర్రం జాషువా కవికోకిల సాహితీ పురస్కారం' కింద రూ. 50,000 నగదు ప్రోత్సాహకం, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, సామాజిక అసమానతలపై తన కలంతో పోరాడి, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి తన సాహిత్యం ద్వారా స్వరం అందించిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా. నాటి కాలంలోనే మానవ హక్కులు, సమానత్వం కోసం ఆయన తన గబ్బిలం, ఫిరదౌసి తదితర కవితల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేశారు. అంటరానితనాన్ని ఎదుర్కోవడానికి అక్షరాన్ని ఆయుధంగా మలచుకున్న ధీశాలి ఆయన. ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి కవికోకిల గుఱ్ఱం జాషువా కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డారు.. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందారు. విశ్వ కవి సామ్రాట్ జాషువా బాటలోనే నడుస్తూ ఆయన ఆశయ సాధనకు, సమసమాజ నిర్మాణానికి మనమంతాకృషి చేయాలి. ఈ రోజు పురస్కారాలు అందుకున్న నలుగురు సాహితీమూర్తుల కృషి అనన్యసామాన్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కళలకు, కళాకారులకు, కవులకు పెద్దపీట వేస్తూ మన సాంస్కృతిక వైభవానికి పునర్జీవం పోస్తోంది. ఎందరో మహానుభావుల జయంతి వేడుకలను రాష్ట్ర పండుగలుగా నిర్వహిస్తూ వారి ఆశయాలను భవిష్యత్ తరాలకు అందిస్తున్నాము" అని పేర్కొన్నారు. నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడిగోపాలకృష్ణమాట్లాడుతూ.. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో పద్యాలను రచించిన మహాకవి గుర్రం జాషువా అని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ ల కృషితో రాష్ట్రంలో సాంస్కృతిక రంగానికి సువర్ణయుగం వచ్చిందన్నారు. ఇటీవలే బోయి భీమన్న అవార్డులు అందించామని, త్వరలోనే కందుకూరి పురస్కారాలతో పాటు నంది నాటకోత్సవాలు, నంది అవార్డులను కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జున రావు పలువురు ప్రముఖులు, సాహితీ ప్రియులు మరియు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణాలను పరుగులు పెట్టించండి

## కచ్చితమైన క్యాలెండర్‌తో పనులు పూర్తి చేయాలి

**-రాత్రింబవళ్ళు శ్రమించి గడువులోగా భవనాలు అందించాలి**
**-సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ**
**-ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**




రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్ లో సోమవారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల భవన నిర్మాణ పురోగతిపై ఇంజనీరింగ్ విభాగం ఉన్నత స్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ,ప్రభుత్వంఅత్యంతప్రాధాన్యత నిస్తున్న ఈ పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు రాత్రింబవళ్లు శ్రమించి పనుల్లో పురోగతి చూపాలన్నారు.

రాష్ట్రంలోని పేద విద్యార్థులకు కులమతాలకు అతీతంగా ఒకే ప్రాంగణంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్యను, సకల సౌకర్యాలను అందించడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి మైనారిటీ వర్గాల పిల్లలందరినీ ఒకే చోట చేర్చి సమీకృత పద్ధతిలో అత్యుత్తమ విద్యాబోధన అందించడం ద్వారా విద్యార్థుల్లో సామాజిక సమానత్వం పెంపొందుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఈ పాఠశాల భవనాల నిర్మాణానికి సంబంధించి జిల్లా కలెక్టర్లతో కలిసి ఇంజనీరింగ్ అధికారులు వెంటనే ప్రత్యేక 'వర్క్ క్యాలెండర్'ను రూపొందించాలని ఆదేశించారు. వారానికోసారి జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, తనకు క్రమం తప్పకుండా నివేదికలు పంపాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనులను క్షేత్రస్థాయి నుంచి నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా నిర్మాణ ప్రాంతాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే నెల రెండో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న స్కూళ్లను తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని డిప్యూటీ సీఎం వెల్లడించారు.

ఈ సమీక్ష సమావేశంలో ఈఎంసీ గణపతి రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల నిర్మాణ పురోగతి వివరాలను డిప్యూటీ సీఎంకు నివేదించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 87 అసెంబ్లీ నియోజకవర్గాల్లోపాఠశాలలు మంజూరయ్యాయని, అందులో 70 పాఠశాలల్లో ఇప్పటికే నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. మరొక 5 పాఠశాలలకు సంబంధించి డీపీఆర్ తయారు చేస్తున్నామని, 3 పాఠశాలల టెండర్లు ముగింపు దశకు వచ్చాయని, మిగిలిన 4 పాఠశాలలకు సంబంధించి స్థల సమస్యలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితికి అనుగుణంగా పనులన్నీ పూర్తి చేసి, భవనాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు డిప్యూటీ సీఎంకు హామీ ఇచ్చారు.

## 720 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రాచీన సనాతనధర్మ సంస్కృతిని కాకతీయుల ఆధ్యాత్మిక శిల్పకళావైభవాన్ని భావితరాలకు అందిద్దాం





**జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
720 సంవత్సరాల క్రితం నిర్మించిన కాకతీయ కాలంనాటి శ్రీచెన్నకేశవనాథ త్రికుటాలయం తెలంగాణ ఆధ్యాత్మిక,చారిత్రక సంస్కృతిక,శిల్పకళా వైభవానికి ప్రతీక యని జగిత్యాల జిల్లాఅదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్, జగిత్యాల శాసనసభ్యులు డా: ఎం.సంజయ్ కుమార్ లు సంయుక్తంగా తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా రాయికల్ పట్టణం లోని శ్రీ చెన్నకేశవనాథ పంచముఖ లింగేశ్వర స్వామి గుడికోట రాయికల్ లో జగిత్యాల పర్యాటకశాఖ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ పర్యవేక్షణలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా:ఎం.సంజయ్ కుమార్, జగిత్యాలజిల్లా అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్ లు ముందుగా ఆలయంలోని శ్రీ పంచముఖలింగేశ్వర, శ్రీదేవి భూదేవి సామెత వెంకటేశ్వరస్వామి ,సూర్యనారాయణ స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ మంటపంలో ఏర్పాటు చేసిన పర్యాటకదినోత్సవ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ రాజాగౌడ్ లు జ్యోతిప్రజ్వలన చేసిన , తర్వాత సభాసమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం శాలివాహన శకం 11వ శతాబ్దం చాళుక్యుల కాలంలో ప్రారంభమైన ఈ ఆలయం 1304వ సంవత్సరం కాకతీయుల రాజు ప్రతాపరుద్రుడి కాలంలో ఈ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం అభివృద్ధి చెందినదని చారిత్రక వివరాలు పేర్కొంటున్నాయన్నారు.ఈ త్రికుటాలయం తెలంగాణ చారిత్రక,సంస్కృతిక,శిల్పకళా వైభవానికి ప్రతీక. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ఈ చారిత్రక ప్రాధాన్యతను మరింత వెలుగులోకి తీసుకువచ్చి ఆలయ పరిసరాలు అభివృద్ధి చేసి రాబోయే తరాలకు ఈ అపూర్వ వారసత్వ సంపదను భద్రపరిచి అందిద్దాం అన్నారు.

ఈ శ్రీచెన్నకేశవనాథ ఆలయ చారిత్రక సంపదను కాపాడాల్సిన బాధ్యత మనందరిదని,ఈ త్రికుటాలయానికి రాయికల్ పట్టణప్రజల అవసరాల నిమిత్తం నిధులు కేటాయించి కార్యక్రమాల కొరకు కోటి రూపాయలతో మంటపాన్ని ఏర్పాటు చేశామన్నారు. పర్యాటక, పురావస్తు శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి ఆలయానికిఅనుగుణంగా ప్రణాళికలు తయారుచేసి చేసి గుడికోట త్రికుటాఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీ చెన్నకేశవనాథఆలయ అభివృద్ధికి ఆలయకమిటీ అందజేసిన వినతిపత్రం కు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ప్రపంచంలో కొన్నిదేశాలు పర్యాటక రంగంపై ఆధారపడి అభివృద్ధి సాధిస్తున్నాయి. రైసింగ్ తెలంగాణ 2047వ సం:లో భాగంగా 50 వేల కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పురాతన కట్టడాలు కాపాడుతూ పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం జగిత్యాల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ మాట్లాడుతూ రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ త్రికూట ఆలయం లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. శ్రీ చెన్నకేశనాథ త్రికూటఆలయం ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రాచీనసంస్కృతిక,శిల్పకళకు నిదర్శనం. ఈ ఆలయ అభివృద్ధికి జగిత్యాలజిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అనుమతి తో పర్యాటక, పురావస్తు శాఖలతో ఆలయానికి అనుగుణంగా ప్రణాళికలు తయారుచేసి అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ కట్కాశీరవీందర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ ఆలయంలో నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని తెలుపుతూ, వర్షంపడితే ఆలయశీ లోని మూల విరట్ల పై నీరుపడుతుందని అది అది అపవిత్రం కాకుండా పురావస్తు శాఖ వారు అనుమతితో మరమ్ త్తులు చేయాలని మరియు ఆలయానికి వాస్తూ ప్రకారం ప్రహరీగోడ అవసరముందని వాటికి నిధులు కేటాయించి శ్రీ చెన్నకేశవనాథ త్రికూట ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కోరారు.

అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో పాల్గొని తెలంగాణ గేయ బృందా నాట్యాలను ప్రదర్శించి పలువురుని ఆకట్టుకున్నారు.

జగిత్యాల జిల్లాలో ప్రపంచ పర్యాటకదినోత్సవ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పాఠశాలలో క్రీడాపోటీలు, వ్యాసరచనపోటీలు నిర్వహించి, ఉత్తమప్రతిభ కనబరిచిన 180 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ రాజాగౌడ్ చేతుల మీదుగా ప్రశంసపత్రాలతో మెడల్స్ తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల తహసిల్దార్ ఎస్.నాగార్జున ,ఆత్మ చైర్మన్ కాట్పల్లిగంగారెడ్డి, మునిసిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్యశ్రీధర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ టి.మనోహర్ గౌడ్ ఫ్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, మున్సిపల్ మాజీచైర్మన్ హనుమాన్లు జగిత్యాలజిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, డి.వై.ఎస్.ఓ.రవి, వివిధశాఖల అధికారులు,స్థానిక కౌన్సిలర్లు, మండల నలుమూలల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు మరియువివిధమండలాలపాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఎస్.ఐ.ఆర్. విచారణ పూర్తి.. నూటయాభై లక్షలకు పైగా ఓటర్ల వివరాలు వెల్లడి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:అమరావతి:**
ఆంధ్రప్రదేశ్‌లో ఎస్.ఐ.ఆర్. (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ / ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న కోట్లాది మంది ఓటర్ల విచారణను రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యంత పకడ్బందీగా పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ విచారణకు సంబంధించి సమగ్ర వివరాలను ఎన్నికల అధికారులు అధికారికంగా వెల్లడించారు.

**విచారణలో వెల్లడైన కీలక గణాంకాలు:**
మొత్తం విచారించిన ఓటర్లు: ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న సుమారు 44,24,411 మంది ఓటర్ల వివరాలపై సమగ్ర విచారణను ఎన్నికల సంఘం దాదాపుగా ముగించింది.

**అర్హులుగా గుర్తింపు:** ఈ విచారణను పరిశీలించిన అనంతరం మొత్తం 42,01,092 మందిని సక్రమమైన ఓటర్లుగా అనగా అర్హులుగా ఎన్నికల సంఘం అధికారికంగా గుర్తించింది.

అనర్హులుగా తేలిన వారు: నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవారు, మృతి చెందినవారు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన 1,66,279 మందిని అనర్హులుగా తేల్చారు.

**పరిశీలనలో ఉన్నవి:** మరో 57,040 మందికి సంబంధించిన ఆధారాల పరిశీలన ప్రక్రియ ఇంకా కొనసాగుతుండగా, మరో 4,434 మందికి సంబంధించిన విచారణ వివిధ దశల్లో పెండింగ్‌లో ఉంది.



**కొత్త ఓట్లు మరియు మార్పుల దరఖాస్తులు:**
రాష్ట్రంలో కొత్త ఓట్ల నమోదు మరియు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల కోసం ప్రజల నుండి భారీ స్పందన వస్తోంది.

కొత్త ఓట్ల నమోదు కోసం ఫారం-6 ద్వారా ఏకంగా 85,736 దరఖాస్తులు అందగా అవి పరిశీలనలో ఉన్నాయి.

ఇప్పటికే ఉన్న ఓటర్ల జాబితాలో వివరాల మార్పులు మరియు సవరణల కోసం ఫారం-8 ద్వారా 40,991 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియకు సంబంధించి మిగిలిన పెండింగ్ దరఖాస్తులను త్వరలోనే పూర్తిగా పరిష్కరించి తుది ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా ప్రచురించనున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## జగిత్యాల జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కురుమ పల్లి చిరుపుల్ల మల్లేష్



**రాయికల్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలశీ కుర్మపల్లి గ్రామానికి చెందిన చిరుపుల్ల మల్లేష్ బీజేపీ ఓబీసీ మోర్చా జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ నియమితులైనరు

ఈ సందర్భంగా చిరుపూల్ల మల్లేష్ మాట్లాడుతూ నాకిచ్చిన బాధ్యతలను జగిత్యాల జిల్లా అభివృద్ధికి ముందుండి పోరాడుతానని ఏలాంటి సమస్యలైనా ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తెలిసే విధంగా మేదులుతానని ఆయన అన్నారు నాకు ఈ పదవి ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు సందర్భంగా గ్రామస్తులు పలువురు బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేసారు

## దక్షిణ కైలాసంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి మహాక్షేత్రం సమగ్ర చరిత్ర - వివిధ రాజవంశాల పాలనా వైభవం మరియు దానధర్మాలు

**శ్రీకాళహస్తి, తిరుపతి ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో స్వర్ణముఖి నది తూర్పు ఒడ్డున వెలసిన శ్రీకాళహస్తి మహాక్షేత్రం భారతదేశంలోని అత్యంత ప్రాచీనమైన, విశిష్టమైన శైవ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. పంచభూత స్థలాలలో ఇది వాయులింగ క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇక్కడ పరమేశ్వరుడు శ్రీకాళహస్తీశ్వరుడిగా, అమ్మవారు జ్ఞానప్రసూనాంబికా దేవిగా భక్తులకు కొలువుదీరి దర్శనమిస్తున్నారు. ఈ దివ్యక్షేత్రం పుట్టుపూర్వోత్తరాలు, శాతవాహనులు, పల్లవులు, చోళులు, కాకతీయులు, రెడ్డి రాజులు, వడ్డెర రాజులు, గజపతి రాజులు మరియు విజయనగర రాజుల కాలంలో జరిగిన అభివృద్ధి మరియు వారిచ్చిన దానధర్మాల గురించి లోతుగా పరిశీలిస్తే విస్మయకరమైన విషయాలు వెల్లడవుతాయి.

**స్వయంభూ ఆవిర్భావం మరియు పురాణ నేపథ్యం:**
ఈ క్షేత్రం మానవ నిర్మితం కాకుండా స్వయంభూవుగా వెలసిందని ప్రతీతి. 'శ్రీ' అనగా సాలీడు, 'కాళము' అనగా సర్పము, 'హస్తి' అనగా ఏనుగు. ఈ మూగ జీవులు భక్తితో పరమేశ్వరుని పూజించి ముక్తిని పొందిన కారణంగా ఈ దివ్యక్షేత్రానికి శ్రీకాళహస్తి అనే పేరు వచ్చింది. సాలీడు గూడు కట్టి, పాము మణితో పూజించగా, ఏనుగు తొండంతో నీరు తెచ్చి అభిషేకించి స్వామిని సేవించాయి. అలాగే పరమ భక్తుడైన కన్నప్ప తన కళ్ళను సైతం స్వామికి అర్పించి పరమపదం పొందిన పవిత్ర భూమి ఇది.

వివిధ రాజవంశాల పాలన – ఆలయానికి వారు చేసిన సేవలు మరియు దానధర్మాలు:

శాతవాహనుల కాలం (ప్రాథమిక గుర్తింపు):
చరిత్ర పూర్వ యుగం నుండి శాతవాహనుల కాలంలో ఈ ప్రాంతం ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందింది. శాతవాహన రాజులు వైదిక మతంతో పాటు శైవారాధనను ప్రోత్సహించారు. ఈ ప్రాంతంలో వర్తకులు, స్థానిక ప్రజల ద్వారా శైవారాధన కొనసాగడానికి వారు అనేక సదుపాయాలు కల్పించారు.

పల్లవ రాజుల కాలం (ఆదిమ నిర్మాణం):
శ్రీకాళహస్తి ఆలయ శిలాశాసనాల ప్రకారం, దీని మొదటి గర్భాలయం మరియు ప్రాచీన కట్టడాలను పల్లవ రాజులు నిర్మించారు. సా.శ. 6వ శతాబ్దానికి చెందిన పల్లవుల కాలంలో ఇక్కడ చిన్న రాతి శివాలయం రూపుదిద్దుకుంది. ఆలయ గర్భగుడి పడమటి భాగం ఎలాంటి అలంకరణలు లేకుండా పల్లవుల నాటి వాస్తుశైలిని స్పష్టంగా చూపుతుంది. తమిళ సంగం కాలానికి చెందిన కవి నక్కీరన్ తన గ్రంథాలలో ఈ క్షేత్రం గురించి ప్రస్తావించారు.

చోళ రాజుల విస్తరణ మరియు కానుకలు:
పల్లవులు నిర్మించిన ప్రాచీన ఆలయానికి చోళ రాజులు మహోన్నతమైన రూపం తెచ్చారు.




మొదటి రాజేంద్ర చోళుడు, కులోత్తుంగ చోళుడు వంటి చక్రవర్తులు ఆలయ ప్రధాన కట్టడాలను, ప్రాకారాలను, మండపాలను విస్తరించారు. ఒకటవ కులోత్తుంగ చోళుడు ప్రవేశ ద్వారం వద్ద గల దక్షిణ గాలి గోపురాన్ని నిర్మించాడు. చోళ రాజులు ఆలయ నిత్య పూజల కోసం, దీపాల కోసం వేల ఎకరాల భూములు, బంగారు, వెండి కానుకలను విరాళంగా సమర్పించారు.

**కాకతీయ సామ్రాజ్యం మరియు స్థానిక సామంత రాజులు:**
కాకతీయుల కాలంలో ఆంధ్ర ప్రాంతం అంతటా శైవమతం విలసిల్లింది. కాకతీయ చక్రవర్తులు నేరుగా మరియు వారి సామంతుల ద్వారా శ్రీకాళహస్తి ఆలయానికి భారీగా నిధులు, భూములు సమర్పించారు. ఆలయ రక్షణకు, భక్తుల సౌకర్యార్థం సత్రాల ఏర్పాటుకు కాకతీయ సామంతులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రెడ్డి రాజుల కాలం (ఆధ్యాత్మిక పరిరక్షణ):
కొండవీడు మరియు రాజమహేంద్రవరం కేంద్రంగా పాలించిన రెడ్డి రాజులు (ప్రోలయ వేమారెడ్డి తదితరులు) ఆంధ్రదేశంలోని అనేక జీర్ణమైన దేవాలయాలను పునరుద్ధరించారు. అదే కోవలో శ్రీకాళహస్తి ఆలయానికి కూడా రెడ్డి రాజులు ఎంతో ప్రాధాన్యతనిచ్చి, పూజాధికాలు సజావుగా సాగేందుకు దానధర్మాలు చేశారు. సాహిత్య పోషణ చేస్తూ ఇక్కడి శైవ సంస్కృతిని కాపాడారు.

**గజపతి రాజుల రాక మరియు ప్రభావం:**
ఒడిశాను ఏలిన గజపతి రాజులు దక్షిణ భారతదేశంపైకి దండయాత్రలు చేసిన సమయంలో ఈ ప్రాంతాన్ని కూడా తాకారు. అయితే ఇక్కడి దైవ మహిమను గుర్తించిన గజపతి రాజులు ఆలయాన్ని ధ్వంసం చేయకుండా, యథావిధిగా పూజలు కొనసాగేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించారు.

వడ్డెర (వెల్లాల/వడ్డెల) రాజులు మరియు స్థానిక ప్రముఖుల సేవలు:
చరిత్రలో వివిధ కాలాల్లో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన వడ్డెర సంబంధిత పాలకులు




మరియు స్థానిక నాయకులు ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. ఆలయ ప్రాకారాల నిర్మాణం, నదీ తీర ప్రాంతాల అభివృద్ధిలో వీరు శ్రమదానం మరియు ఆర్థిక విరాళాలు అందించారు.

విజయనగర సామ్రాజ్యం – శ్రీకృష్ణదేవరాయలు మరియు అచ్యుతరాయల స్వర్ణయుగం:
విజయనగర రాజుల కాలంలో శ్రీకాళహస్తి ఆలయం అత్యున్నత శిఖరాలను తాకింది.

సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు 1516 సంవత్సరంలో ఒడిశా గజపతులపై విజయం సాధించిన జ్ఞాపకార్థం ఆలయానికి తూర్పు వైపున సుమారు 120 అడుగుల ఎత్తు గల భారీ రాజగోపురాన్ని, వంద స్తంభాల మండపాన్ని నిర్మించారు.శ్రీకృష్ణదేవరాయల సోదరుడైన అచ్యుతరాయలు తన పట్టాభిషేక మహోత్సవాన్ని రాజధాని కంటే ముందే 1529లో ఇక్కడి పదహారు కాళ్ల మండపంలో నిర్వహించుకున్నారు.

మహాకవి ధూర్జటి ఇక్కడే శ్రీకాళహస్తీశ్వర శతకాన్ని రచించారు.

ఆలయ విశిష్టత మరియు చారిత్రక ఐతిహాసాలు:
వాయు లింగం: పంచభూత స్థలాలలో ఇది వాయులింగం కావడం వల్ల గర్భగుడిలోని దీపాలు నిత్యం గాలికి రెపరెపలాడుతుంటాయి.

నిధులు మరియు ఇసుక మహిమ: చరిత్రలో ఈ పవిత్ర క్షేత్రం ఎంతో సిరిసంపదలతో వర్ధిల్లింది. ఇక్కడి పురాతన కాలం నాటి నేలలు, స్వర్ణముఖి నదీతీర ప్రాంతాలు మరియు ఇసుక ప్రవాహాలలో నాటి రాజులు సమర్పించిన విలువైన కానుకలు, నిధులు లభించాయని స్థానిక చరిత్ర చెబుతుంది. ఇదంతా ఇక్కడి దైవ సంకల్పం మరియు మహిమగా భక్తులు విశ్వసిస్తారు.

ఎలాంటి విపత్తులు వచ్చినా చెక్కుచెదరకుండా, శాతవాహనులు, పల్లవులు, చోళులు, కాకతీయులు, రెడ్డి రాజులు, గజపతి రాజులు, విజయనగర రాజుల హస్తాలతో పరిఢవిల్లిన శ్రీకాళహస్తి క్షేత్రం నేటికీ కోట్లాది మంది భక్తుల కొంగుబంగారంగా భాసిల్లుతోంది

## ఉత్తమ భాషోపాధ్యాయులకు ఆర్.యు.పి.పి.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ భగవద్గీతల ప్రధానం, ఘన సన్మానం

**రాయికల్ వార్తా లోకం ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
జిల్లా స్థాయి, మండల స్థాయి ఉత్తమ భాషోపాధ్యాయ అవార్డు లు పొందిన హిందీ భాషోపాధ్యాయులకు ఆర్.యు.పి.పి.టి.ఎస్ రాయికల్ మండల, జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించి భగవద్గీతలను ప్రధానం చేసారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లేక్సమావేశం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగింది




ఈ సందర్భంగా విరామ సమయంలో హిందీ సబ్జెక్టు లో జిల్లా స్థాయి అవార్డు పొందిన జాదవ్ వసంతరావు, తిరుకోవెల నారాయణ, మండల స్థాయి అవార్డులు పొందిన మ్యాకల శంకరయ్య, శీలలం పద్మజ, వడ్లకొండ ధనలక్ష్మి, షాజిద్ రిహానా లకు రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్.యు.పి.పి.టి.ఎస్) జగిత్యాల జిల్లా, రాయికల్ మండల శాఖల పక్షాన జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, మండల అధ్యక్షులు మోర నరహరి లు కాంప్లెక్స్ హిందీ భాషోపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సత్కరించి, భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా వారు ఉత్తమ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తు లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో మరిన్ని అవార్డు లు జాతీయభాష అభివృద్ధికి దోహదపడాలని, జాతీయ భాష జాతీయభావాలను పెంపొందిస్తుందని, హిందీ ఉపాధ్యాయులు ఆదిశగా ప్రయత్నం చేయాలని, ఈదేశంలో ఉన్నవారందరు ఈ భూమి నా తల్లి నేను భూమి పుత్రుండను అనే భావన తో మాతృభూమి పట్ల దేశభక్తి భావన కలిగి వుండాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ యం.డి సయీద్ పాషా, మేన్నేని నీలిమ, రాపర్తి నర్సయ్య, బొంగోని మల్లయ్య, రంగు రమేష్, ఆర్.నగేష్, ఎ.గంగాధర్, రాజేశం, కె. యశోద, గోసికొండ సుజాత, మాదాసు రమ, బి.రాధ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

**చిలకలూరిపేట, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించే దిశగా పోలీసులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అడహల్లి ఆదేశాల మేరకు, చిలకలూరిపేట అర్బన్ సీఐ పి. రమేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి భారీ బైక్ రాలీ నిర్వహించడం జరిగింది.

?ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యగా చేపట్టిన ఈ బైక్ రాలీ పట్టణంలోని ప్రధాన కేంద్రాల మీదుగా సాగింది. ఎన్.ఆర్.టి సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ రాలీ... సబ్ రిజిస్ట్రార్




ఆఫీస్, చౌత్రా సెంటర్, కళామందిర్, క్లాక్ టవర్ సెంటర్ మీదుగా పురుషోత్తపట్నం అడ్డ రోడ్డు వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర కొనసాగింది. రాలీ సాగుతున్నంతసేపు పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు.

?ఈ సందర్భంగా అర్బన్ సీఐ పి. రమేష్ మీడియాతో మాట్లాడుతూ... ప్రజలు తమ ప్రాణాల రక్షణే ధ్యేయంగా ట్రాఫిక్ రూల్స్ తూచా తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, అలాగే కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించడం విధిగా పాటించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు నిర్లక్ష్యం వదిలి, రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు.

# నేను మంగళగిరిలో పుట్టలేదు.. కానీ మంగళగిరి నా సొంతం: మంత్రి నారా లోకేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:
మంగళగిరి:

మంగళగిరి గడ్డతో తనకంటూ విడదీయరాని బంధం ఉందని, తాను ఇక్కడ పుట్టి పెరగకపోయినా మంగళగిరి మాత్రం తన పూర్తిగా సొంతమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరి ప్రజలతో తన అనుబంధం రాజకీయాలకు అతీతమైనదని ఆయన ఉద్ఘాటించారు.

?గత ఎన్నికల అనుభవాలను గుర్తుచేసుకుంటూ, 2019లో జరిగిన ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచూశానని, ఆ ఓటమే తనలో కసిని, ప్రజలకు సేవ చేయాలన్న తపనను మరింత పెంచిందని లోకేష్ తెలిపారు. ఆ తర్వాతి పరిణామాల్లో ప్రజలు తనపై చూపిన నూతన విశ్వాసాన్ని ఆయన కొనియాడారు. తాము కేవలం 53 వేల ఓట్లు మాత్రమే అడగగా, ప్రజలు ఏకంగా 92 వేల భారీ ఓట్లతో గెలిపించి చారిత్రక విజయాన్ని అందించారని, దీంతో తనపై ప్రజల పట్ల బాధ్యత మరింత పెరిగిందని ఆయన వివరించారు.



?ప్రతిక్షణం మంగళగిరి అభివృద్ధి గురించే ఆలోచిస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేసి తీరుతానని మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు. హామీలను నిలబెట్టుకోవడమే తన ప్రథమ కర్తవ్యమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన తేల్చిచెప్పారు.

# చిలకలూరిపేటలో విషాదం: ఆర్టీసీ బస్సు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:

చిలకలూరిపేట:పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లో ఆర్టీసీ బస్సు వెనుక టైరు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ అకస్మాత్తు పరిణామంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.

**ప్రమాదం జరిగిన తీరు:**
తిరుపతి నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ/ఎక్స్‌ప్రెస్ బస్సు చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్దకు చేరుకుంది. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ నిమిత్తం లేదా బస్సు బారిగేట్స్ వద్ద వేగం తగ్గించి నెమ్మదిగా కదులుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బస్సు వెనుక టైరు ప్రమాదవశాత్తు ఆ వ్యక్తి పైనుంచి వెళ్లడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

**పోలీసుల దర్యాప్తు:**
ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి వివరాలు



సేకరించేందుకు ప్రయత్నించారు. అయితే మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించకపోవడంతో అతడు ఎవరనే దానిపై స్పష్టత రాలేదు.
ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, చుట్టుపక్కల సీసీటీవీ ఫుటేజ్ పరిశీలిస్తున్నారు. మృతుడు ఎవరనే కోణంలోనూ, స్థానిక కూడళ్లలో మరియు చుట్టుపక్కల పోలీస్ స్టేషన్లలో మిస్సింగ్ కేసుల ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశారు.

# కొత్త పింఛన్లకు దరఖాస్తుల వెల్లువ.. 13 లక్షలకు పైగా అప్లికేషన్లు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పింఛన్ల జారీ కోసం ప్రజల నుండి భారీ స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో కొత్త పింఛన్ల కోసం వివిధ కేటగిరీల కింద ఏకంగా 13.65 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**వివిధ కేటగిరీల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలు:**
**వృద్ధాప్య పింఛన్లు**: అత్యధికంగా 6.88 లక్షల వృద్ధాప్య పింఛన్ దరఖాస్తులు వచ్చాయి.
**వితంతు పింఛన్లు**: 2.97 లక్షల వితంతు పింఛన్ల కోసం అప్లై చేసుకున్నారు.
**దివ్యాంగ పింఛన్లు:** 1.81 లక్షల దివ్యాంగ పింఛన్ దరఖాస్తులు అందాయి.
**చేనేత పింఛన్లు:** 21,565 చేనేత పింఛన్ దరఖాస్తులు నమోదయ్యాయి.
**గీత కార్మికులు:** కల్లుగీత కార్మికుల నుండి 16,430 దరఖాస్తులు వచ్చాయి.
**మత్స్యకారులు:** మత్స్యకారుల కేటగిరీలో 31,825 అప్లికేషన్లు దాఖలయ్యాయి.
**ఒంటరి మహిళలు**: ఒంటరి మహిళల నుండి 9,201 దరఖాస్తులు అందాయి.
**డప్పు కళాకారులు**: డప్పు కళాకారుల కేటగిరీ నుండి 50,972 దరఖాస్తులు వచ్చాయి.
**చర్మకారులు:** చర్మకారుల నుండి 67,853 అప్లికేషన్లు వచ్చాయి.
**హిజ్రాలు:** హిజ్రా కేటగిరీలో 800 దరఖాస్తులు దాఖలయ్యాయి.
ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీల వారీగా అర్హులైన లబ్ధిదారుల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులు రాగా, వీటిలో కేవలం ఐదు కేటగిరీలకు సంబంధించే సుమారు 1.42 లక్షలకు పైగా దరఖాస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఈ దరఖాస్తులను పరిశీలించి త్వరలోనే అర్హులకు పింఛన్లు మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకోనుంది.

# ఉద్రిక్తంగా 'చలో విజయవాడ'.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నిర్బంధం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:
విజయవాడ:

నోషనల్ ఇంక్రిమెంట్లు, పదోన్నతులు మరియు పెండింగ్ బకాయిల పరిష్కారం కోసం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తలపెట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఆందోళనకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నిరసనకారులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు.

ఉద్రిక్త వాతావరణం మరియు పోలీసుల చర్యలు:
విజయవాడ నగరానికి తరలివచ్చిన సచివాలయ ఉద్యోగులను ముందస్తుగా నివారించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం పోలీసులు భారీగా మోహరించారు. ఆందోళనకారులు విజయవాడ వైపు వస్తున్న సమయంలో పోలీసులు వారిని ఎక్కడికక్కడ నిలిపివేసి, నిర్బంధించి అదుపులోకి తీసుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

ప్రభుత్వం తీసుకున్న ప్రత్యామ్నాయ చర్యలు:
మరోవైపు సచివాలయ ఉద్యోగుల డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు కూడా వెల్లడించింది. వార్డు సచివాలయ ఉద్యోగుల కోసం ఏకంగా



2,445 పదోన్నతులు మరియు అప్‌గ్రేడ్ పోస్టులను సృష్టిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.

రాజకీయ విమర్శలు మరియు ఖండన:
శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులపై పోలీసులు వ్యవహరించిన తీరును, వారిని అడ్డుకుని నిర్బంధించడాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) తీవ్రంగా ఖండించింది. ఉద్యోగుల హక్కులను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది.

# జగిత్యాల జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కురుమ పల్లి చిరుపుల్ల మల్లేష్



రాయికల్ త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలశీ కుర్మపల్లి గ్రామానికి చెందిన చిరుపుల్ల మల్లేష్ బీజేపీ ఓబీసీ మోర్చా జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ నియమితులైనరు
ఈ సందర్భంగా చిరుపూల్ల మల్లేష్ మాట్లాడుతూ నాకిచ్చిన బాధ్యతలను జగిత్యాల జిల్లా అభివృద్ధికి ముందుండి పోరాడుతానని ఏలాంటి సమస్యలైనా ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తెలిసే విధంగా మేదులుతానని ఆయన అన్నారు
నాకు ఈ పదవి ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు
సందర్బంగా గ్రామస్తులు పలువురు బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేసారు

# చరిత్రను రాబోవు తరానికి అందించాలంటే తప్పనిసరి చెన్నకేశవనాథఆలయాన్ని మరమ్మతులు చేయండి

రాయికల్ త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:
జగిత్యాల జిల్లా రాయికల్ గుడి కోట శ్రీ చెన్నకేశవనాథ స్వామి ఆలయ అభివృద్ధి పరిరక్షణకు సంబంధించిన సమస్యలను పరిష్కరించవలసిందిగా రాయికల్ పట్టణంలో జరిగే ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా కలెక్టర్ రాజా గౌడ్ అలాగే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విక్రమ్ లకు ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటక్షన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి వినతి పత్రలు ఇచ్చారు
పట్టణంలోని చరిత్రక గుడి కోట త్రికుటాలయం ఎంతో ప్రాచీనమైన మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ఆలయము ఆలయాణానికి చరిత్రక ప్రాధాన్యత ఉన్నప్పటికీ ప్రస్తుతము పలు సమస్యలు నెలకొని ఉన్నాయి భక్తులు ప్రజలు పట్టణంలోని చరిత్రక గుడీకోట త్రికుటాలము పంచముఖ లింగేశ్వర స్వామి ఆలయము ఎంతో ప్రాచీనమైన ఆధ్యాత్మిక చరిత్రక వార సత్వ సంపదగా ఉంది ఒకే ప్రాంగణంలో పంచముఖ లింగేశ్వర స్వామి శ్రీ కేశవనాథ స్వామి మరియు సూర్యనారాయణ స్వామి కొలువై ఉన్న ఈ ఆలయానికి ప్రత్యేకమైన చరిత్రకా శిల్పకళ ప్రాధాన్యత ఉంది స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను మీ దృష్టికి తీసుకురావడశీ జరిగింది
ప్రధాన సమస్యలు గుడి కోట త్రికుటాలయం లోని



పురాతన కట్టడాలు శిల్పాలు మరియు ఆలయ నిర్మాణానికి మరమ్మతులు చేపట్టి చరిత్రక కట్టడం గా పరిరక్షించాలి అవసరమైన నిధులు కేటాయించి దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపట్టాలి వర్షాకాలంలో ఆలయ శిథిలాలలో మరమతులేక మూల విరాట్ లపై వర్షపు నీరు నిలిచి పోవడం వల్ల భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయి కావున సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలి గుడి కోట చుట్టూ ప్రహరి గోడ రక్షణకంచె ఏర్పాటు చేయాలని ఆలయ స్థలాన్ని పరిరక్షించాలి ఆలయానికి సంబంధించిన స్థలము అక్రమాలకు గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆడెపు రాజమౌళి వినతిపత్రంలో విన్నవించాడు
ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక వసతులు పరిశుభ్రత మరుగుదొడ్లు త్రాగునీరు మరియు ఇతర సౌకర్యాలు కల్పించి ఆలయ పరిసరాలను అభివృద్ధి చేయాలని ప్రస్తుతము ఒకరే పంతులు వివరిస్తున్నారు కావున ఇంత పెద్ద ఆలయాన్ని పరిరక్షించేందుకు మరో పూజారిని నియమించి కార్యక్రమాలు నిర్వహించడానికి మరొక పంతుల్ని నియమించాలని మా యొక్క వినతి ఇంత చరిత్ర ఉన్న ఆలయానికి సంబంధించినటువంటి కళాతోరణాలను ఊరికి ఇరువైపులా నిర్మించాలని జగిత్యాల రోడ్డు అలాగే కోరుట్ల రోడ్డు మరియు ఇటిక్యాల రోడ్డు నిర్మల్ నుంచి వచ్చే రామాజీపేట రోడ్ లో కళా తోరణాలు నిర్మించి కాశీ తర్వాత దక్షిణ కాశీగా పేరు ప్రఖ్యాతలు చెందింది కాబట్టి కలెక్టర్ ఎమ్మెల్యే దేవదాయ శాఖ అధికారులు గుడికోట త్రికోటాలయాన్నీ అభివృద్ధి పరిచి చరిత్రక పరిరక్షణకు అవసరమైన నిధులు మంజూరు చేసి ఇట్టి గుడిని అభివృద్ధి పరిచే భక్తుల ఆశలు నెరవేర్చి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఉండాలని రాజమౌళి వినతి పత్రంలో కోరారు
ఈ కార్యక్రమంలో రాయికల్ తాసిల్దార్ నాగార్జున మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ హనుమ దేవాలయ చైర్మన్ దాసరి గంగాధర్ మాజీ కౌన్సిలర్ మేకల కాంతారావు, పత్రిక విలేకరి గట్టుపల్లి నరేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు పెడివెల్లి నరసయ్య లు పాల్గొన్నారు

# యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై చార్జీలు.. కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక నోటీసులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:
న్యూఢిల్లీ:యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వాణిజ్య లావాదేవీలపై నూతనంగా ప్రతిపాదించిన ఎండీఆర్ (మర్చెంట్ డిస్కౌంట్ రేట్) చార్జీల విధానంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ కొత్త విధానాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిటిషన్)పై ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపి కేంద్ర ప్రభుత్వానికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరియు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సంస్థలకు నోటీసులు జారీ చేసింది.
అయితే, ఈ కొత్త ఎండీఆర్ విధానంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అధికారిక నోటిఫికేషన్‌పై కూడా ఎలాంటి స్టే ఇచ్చేందుకు కోర్టు అంగీకరించలేదు.
వివాదం అసలు నేపథ్యం మరియు పిటిషన్ వివరాలు:
రాబోయే అక్టోబర్ 15 నుండి రూ.2,000 మించిన యూపీఐ వాణిజ్య చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్ చార్జీని అమలు చేయాలని కేంద్ర



ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ అడ్వకేట్ అంజన్ దత్తా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
చట్టబద్ధతపై సవాలు: 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007'లోని సెక్షన్ 10ఏ సవరణను పిటిషన్‌లో తీవ్రంగా వ్యతిరేకించారు. ఏ విధమైన విస్తృత ప్రజా సంప్రదింపులు లేకుండా, ఎలాంటి పకడ్బందీ చట్టబద్ధత లేని నిబంధనల ద్వారా ఎగ్జిక్యూటివ్‌కు ఇష్టానుసారంగా చార్జీలు విధించే అధికారం కట్టబెట్టడం సరికాదని పిటిషన్‌లో పేర్కొన్నారు.
?రూపే కార్డ్ వర్సెస్ యూపీఐ వివక్ష: రూపే డెబిట్ కార్డ్ లావాదేవీలకు 'జీరో-చార్జ్' విధానాన్ని కొనసాగిస్తూ, యూపీఐ లావాదేవీలపై మాత్రం రూ.2,000 దాటితే చార్జీలు విధించడం పక్షపాతధోరణికి నిదర్శనమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు.
?కేంద్ర ప్రభుత్వం మరియు అధికారుల వాదన:
?ఈ వాదనలపై కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్. వెంకటరామన్ వాదనలు వినిపిస్తూ, ఈ విధానం వల్ల సుమారు 96 శాతం మంది సాధారణ యూపీఐ వినియోగదారులపై ఎలాంటి భారం పడదని స్పష్టం చేశారు. ఇది పూర్తిగా సాంకేతికమైన అంశమని, కేవలం వ్యాపారులు, బ్యాంకులు మరియు సర్వీస్ ప్రొవైడర్ల మధ్య మర్చెంట్ ఎకోసిస్టమ్‌కు మాత్రమే వర్తిస్తుందని, సాధారణ కస్టమర్లకు ఎలాంటి చార్జీలు ఉండవని తెలిపారు.
?కోర్టు ఆదేశాలు:
?యూపీఐ వాణిజ్య లావాదేవీలపై కొత్త చార్జీల విధానం అమలుకు సంబంధించి పూర్తి ప్రాతిపదికపై సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

# సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వలేం: మంత్రి డోలా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:అమరావతి:
గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను మరియు డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించినప్పటికీ, వారు మళ్లీ ఆందోళనల బాట పట్టడం వెనుక అసలు ఆవశ్యకత ఏమిటో అర్థం కావడం లేదని రాష్ట్ర మంత్రి డీబీవీ స్వామి (డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి) ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన నోషనల్ ఇంక్రిమెంట్ల మంజూరు ప్రస్తుత పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపిన ముఖ్యమైన వివరాలు మరియు వాదనలు:?ఇంక్రిమెంట్లపై స్పష్టమైన వివరణ: అసలు ఈ నోషనల్ ఇంక్రిమెంట్లు అనేవి ప్రభుత్వంలో మరెవరికీ లేవని, అలాంటి సదుపాయం లేనప్పుడు కేవలం సచివాలయ ఉద్యోగులకుమాత్రం ఎలా అమలు చేయగలమని మంత్రి ప్రశ్నించారు.
గత సేవలను గుర్తుచేస్తూ హితవు: గతంలో కేవలం రూ.15 వేల ప్రారంభ వేతనంతో సుమారు రెండేళ్లపాటు సచివాలయ ఉద్యోగులు ఎంతో నిబద్ధతతో పనిచేశారని, ఆ సమయంలో వారు పడిన శ్రమను ప్రభుత్వం గుర్తిస్తోందని తెలిపారు. అయితే ఆ రోజుల్లో ఎలాంటి వ్యతిరేకత లేకుండా పనిచేసి, ఇప్పుడు ప్రభుత్వమే స్వయంగా అండగా నిలిచి వ్యవస్థను నడుపుతున్న తరుణంలో అనవసరంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం ఏమాత్రం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రభుత్వ విధానం మరియు ఉద్యోగుల బాధ్యత: ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిగా సానుకూల దృక్పథంతో ఉందని, ఎక్కడా సంక్షేమానికి లోటు రానివ్వమని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆర్థిక పరమైన అంశాలను, నిబంధనలను పక్కనపెట్టి అసాధ్యమైన డిమాండ్ల కోసం ఆందోళనలు చేయడం వల్ల ప్రజలకు అందే సేవలకు అంతరాయం కలుగుతుందని, ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# ట్రాఫిక్ కష్టాలు.. లారీల ఇష్టారాజ్యం వెనుక అసలు వాస్తవాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:తుళ్లూరు:
రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండలం తుళ్లూరు గ్రామంలో ప్రధాన కూడలి వద్ద రహదారుల వెంబడి లారీలు ఇష్టారాజ్యంగా తిరుగుతుండటంతో ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక ఇస్తామని గొప్పలు చెప్పినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయి. ఎక్కడా ఒక్క ఇంటికి కూడా సక్రమంగా ఇసుక ఇచ్చిన దాఖలాలు లేకపోగా, ఇసుక రవాణా మాత్రం విచ్చలవిడిగా సాగిపోతోందని స్థానికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.
**కమిషన్ల దందా..** ఓవర్‌లోడ్ లారీల స్వైరవిహారం:
ప్రభుత్వ పెద్దలు మరియు అధికారుల అండదండలతోనే ఇసుక బళ్లు నిబంధనలను గాలికివదిలేసిరోడ్లపైయథేచ్ఛగాతిరుగుతున్నాయనే తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రవాణా అనుమతులు, లైసెన్సులు అనేవి నామమాత్రంగా



మారిపోయాయని, ప్రతి లారీకి, ప్రతి ట్రిప్పునకు సంబంధిత అధికారులకు భారీగా కమిషన్లు ముడుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఎటువంటి పర్మిట్లు, లెక్కపత్రాలు లేకుండా ఇష్టానుసారంగా ఓవర్‌లోడ్‌తో లారీలు పరుగులు పెడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.
**ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర నరకం:**
పాఠశాలల వేళల్లో ప్రమాదకర సంచారం: ముఖ్యంగా ఉదయం, సాయంత్రం పాఠశాలలు, కళాశాలల సమయాల్లోనే ఈ భారీ లారీలు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు రోడ్లపై నడవడానికి తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు.
**దుమ్ము, ధూళి సమస్యలు:** తుళ్లూరుతో పాటు పరిసర ప్రాంతాల్లో లారీలు అధిక వేగంతో, భారీ శబ్దాలతో వెళ్లడం వల్ల రోడ్లపై విపరీతంగా దుమ్ము లేస్తోంది. ఈ దుమ్ము అలర్జీ కారణంగా చిన్నారులు, వృద్ధులు తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు.
కూటమి ప్రభుత్వ హయాంలో ఇసుక విధానం పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని, అధికారుల చేతివాటం వల్ల ప్రజలు నానా తంటాలు పడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఇసుక పేరుతో సాగుతున్న ఈ అక్రమ రవాణాను, ఓవర్‌లోడ్ లారీల ఇష్టారాజ్యాన్ని పూర్తిగా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు





**మెదక్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**

సోమవారం,జిల్లాసమీకృతకలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో డి.ఆర్వో అంబ దాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు.

ఈ సందర్భంగా (91) అర్జీలను **కలెక్టర్** స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారాలను వేగవంతం చేయాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ ప్రజావాణిలో , వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేట మండల కేంద్రంలో పోషక మాస కార్యక్రమం



**మాసాయిపేట్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**

మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో పోషక మాస కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఏ సూపర్వైజర్ మాధవి హాజరై. పోషక ప్రోటీన్స్ ఉన్న ఆహారాలను తీసుకోవాలని సూచించారు. రావులు. సజ్జలు. మొలికెత్తిన గింజలు. అధిక స్థాయిలో ఉండే పదార్థాలను తీసుకోవాలని తెలిపార. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి. ఎంపీడీవో విగ్నేశ్వర్. ఎంపీ ఓ నరేష్. ఎంఈఓ మధుసూదన్ రావు. పంచాయతీ సెక్రెటరీ బి రాణి. ఉప సర్పంచ్ వెంకటేష్. టీచర్లు విద్యార్థులు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భక్తి, ఆధ్యాత్మికతతో వేడుకలను నిర్వహించడం అభినందనీయం పలు చోట్ల అన్న సమారాధన లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**

వినాయక చవితి హిందువులకు ఎంతో పవిత్రమైన పండగల్లో ఒకటని, ఈ వేడుకల్లో అన్న సమారాధన కార్యక్రమాలను నిర్వహించడం భగవత్ సేవతో సమానమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం 3వ వార్డు కళాభవన్ వీధిలో వరసిద్ధి వినాయక 13వ వార్షిక మహోత్సవంలో ముగింపు వేడుకల్లో సోమవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అదే విధంగా బుధవారం మార్కెట్ లోని వినాయక స్వామి విగ్రహం వద్ద 59వ వార్షిక మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా మహా నివేదన చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తితో గణపతిని ప్రార్థిస్తే ఆయన కటాక్షంతో జీవితంలోని సమస్యలు తొలగి, ప్రజలకు శుభం కలుగుతుందని, చవితి వేడుకలను కమిటి సభ్యులు భక్తి, ఆధ్యాత్మికతతో నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో 3వ వార్డు కమిటీ సభ్యులు యాతం శ్రీనివాసరావు, యాతం వీర రాఘవులు, మొగ్గల నాని, సత్తిపండు, కొండబాబు, యాతం బ్రహ్మాజీ, మద్దాల బ్రహ్మాజీ, నార్ని రామకృష్ణ. కొడవటి కోటయ్య, వాసవి సుబ్బారావు, పేరూరి కిరణ్. సుబ్బారావు, అమర్ బాబు దొరబాబు, త్రినాధ్, వినాయక దేవస్థాన సభ్యులు, కమిటి సభ్యులు బుజ్జిబాబు, నేరెళ్ల కోటేశ్వరరావు, సంగడి బుజ్జి, ప్రసన్నాంజనేయులు, కడలి బాలు, ఎం సుబ్బు, కె అంజిబాబు, ఎస్ వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కుబీర్ మండలంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి



**కుబీర్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**

కుబీర్ మండలంలోని దొడర్నా -3 గ్రామానికి చెందిన జాదవ్ ఉత్తం గారి కూతురు కొద్ది రోజుల క్రితం మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి గారు ఈ రోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంట కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనే కళ్యాణ్, కుబీర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కందురోళ్ల సాయినాథ్, మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, నిర్మల్ జిల్లా డీసీసీ కార్యదర్శి సూది రాజన్న, మాజీ సర్పంచ్ విజయ్, మార్కెట్ డైరెక్టర్ రాజాసింగ్, బంక ఆనంద్, బాల ఆనంద్, డాక్టర్ పెంటాజీ, మోహన్, వసంత్, బాలు, ఉప సర్పంచ్ రాథోడ్ సాయినాథ్, మాజీ ఉప సర్పంచ్ జాదవ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు జాదవ్ ప్రకాష్, బాలు, అనిల్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు.

**మహబూబాబాద్ జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**

**- ప్రతీ ఒక్క ఉద్యోగి ఆన్లైన్లో ముఖ చిత్రం హాజరులో నమోదు చెయ్యాలి,**
**- కలెక్టర్ స్నేహ శబరిష్.**



జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్.

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (225) అర్జీలు,

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రతీ ఒక్కరూ ఆన్లైన్ ముఖ చిత్రం హాజరులో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.

సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో, మహబూబాబాద్ ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ రెవిన్యూ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల (ఇంచార్జ్) పురుషోత్తం లతో కలిసి,వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం పై వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరిస్తూ వారు చెప్పిన వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. గురుకుల హాస్టల్స్, ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు కావలసిన ప్రతిపాదనలను సంక్షేమ శాఖల స్పెషల్ అధికారులు సత్వరమే అందజేయాలన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు కోసం పట్టభద్రులైన ఓటర్లు ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ( 93 ) అర్జీలను ప్రజలు అందజేయగా మహబూబాబాద్ , ఆర్డీవో కార్యాలయాల్లో ( 03 ), ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు ( 123 ) వచ్చాయి. ఈ ప్రజావాణిలో కార్యక్రమంలో డిఆర్ఓ నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డివిఎచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, సిపిఓ శ్రీనివాసరావు, డిహెచ్ఎస్ఓ జీ. మరియన్న, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నమో సేవా గాథ' నాటక ప్రదర్శన ప్రత్యేక వాహనాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ





**భీమవరం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ, సుపరిపాలన, దేశ అభివృద్ధి ప్రస్థానాన్ని ప్రజలకు వివరిస్తూ రూపొందించిన 'నమో సేవా గాథ' నాటక ప్రదర్శన ప్రత్యేక వాహనాన్ని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ భీమవరం బీజేపీ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నమో సేవా గాథ నాటక బృందం నిర్వహించిన కళా ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుందని తెలిపారు. గత 25 ఏళ్లుగా ప్రజాసేవ, దేశాభివృద్ధికి మోదీ అందించిన సేవలను ప్రజలకు చేరువ చేయడమే 'నమో సేవా గాథ' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా దేశంలోని కోట్లాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు. కోవిడ్ వ్యాక్సినేషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, అంగన్వాడీ కేంద్రాల బలోపేతం, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం 'బేటీ బచావోబేటీ పఢావో', చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూతనిచ్చే ముద్ర యోజన, జనధన్ ఖాతాలు, ఉజ్వల గ్యాస్ పథకం వంటి కార్యక్రమాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూర్చాయని అన్నారు. అలాగే జీవన్ జ్యోతి బీమా, సురక్ష బీమా వంటి సామాజిక భద్రతా పథకాల ద్వారా కోట్లాది మందికి ఆర్థిక రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కళారూపాల ద్వారా ప్రజలకు మరింత సులభంగా వివరించేందుకు 'నమో సేవా గాథ' నాటక ప్రదర్శన ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. భీమవరం పట్టణంతో పాటు పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలు, గ్రామాల్లో ఈ బృందం ప్రదర్శనలు నిర్వహిస్తుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, దేశ అభివృద్ధి ప్రస్థానాన్ని ప్రజలకు చేరువ చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాయిత సురేంద్ర, రాష్ట్ర మీడియా సెల్ సభ్యులు కపర్ది, బీజేపీ నాయకులు జక్కంపూడి కుమార్, అడబాల శివ, వబిలిశెట్టి ప్రసాద్, పుల్లజీ, షేక్ మొహుద్దీన్ తదితరులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగామ కలెక్టర్ కార్యాలయం ముట్టడి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్.

**మహబూబాబాద్ జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిలుపు మేరకు పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జనగామకు తరలివచ్చి కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముందుగా జనగామ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సమావేశమయ్యారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం జనగామ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ ముందుకు సాగగా, కలెక్టర్ కార్యాలయం వద్ద చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

తదనంతరం జనగామ జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్





ఝా కి ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి , నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ తో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగానే జనగామ కలెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహించామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇంచార్జులు, గ్రంథాలయ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి! ఆలూరులో వామపక్షల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన!

**( కర్నూలు జిల్లా ఇన్చార్జ్ ) ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను తక్షణమే రద్దు చేసి, అన్యాయంగా తొలగించిన అర్హులైన పేద, దళిత, బడుగు బలహీన వర్గాల ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆలూరు అంబేద్కర్ సర్కిల్ పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంజి బాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ మాట్లాడుతూ స్వతంత్రంగా ఉండాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం పాలక బీజేపీకి తొత్తుగా మారి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోంది. సాక్షాత్తూ తోటి కమిషనర్లే లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినా పట్టించుకోకుండా లక్షలాది ఓట్లను గల్లంతు చేయడం రాజ్యాంగ విరుద్ధం. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన పవిత్రమైన ఓటు హక్కును కాపాడుకునేందుకు అక్టోబర్ 2 వరకు ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్-ఎస్ భాష.మండల సహాయ కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి. సిపిఐ టౌన్ సెక్రెటరీ సిద్ద లింగ.ఏఐటీయూసీ జిల్లా సభ్యులు శివప్ప.కాకా రామాంజనేయులు. కాంతారావు. రామాంజి. పులి రంగన్న. సూరి. శంకర్.ఉలిగెప్ప. సిపిఎం నాయకులు సిపిఎం ఆలూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ పి హనుమంతు. సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కేపీ నారాయణస్వామి. ఐద్వా మండల కార్యదర్శి సెకన్ బి. రాధమ్మ. సిపిఎం హోళాగుంద మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు. డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గోవర్ధన్. సిపిఎం పార్టీ సిపిఐ పార్టీ ప్రజా సంఘ నాయకులు. ఆల్ ఇండియా లాయర్ల యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి షాకీర్ .ఈ నిరసన కార్యక్రమానికి



మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ తీరుకు నిరసనగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన – రాజీనామాకు డిమాండ్





**నిర్మల్, వార్త లోకం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.
గౌరవ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, యువ నాయకులు, ఖానాపూర్ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ వెడ్మ భోజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.
ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ మాంజ్రి పాఠశాలలో ఘనంగా విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ - విద్యార్థుల్లో ఆనందం

**మాంజ్రి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
నిర్మల్ జిల్లా బైంసా మండలంలోని మాంజ్రి గ్రామంలో ఉన్న ఎంపీపీఎస్ మాంజ్రి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ షిందే ఆనందరావు పటేల్ హాజరై విద్యార్థులకు స్వయంగా యూనిఫామ్స్ ను పంపిణీ చేశారు. విద్యార్థులకు కొత్త దుస్తులు అందడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సమైక్య సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ షిందే ఆనందరావు పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే గ్రామీణ పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. ప్రతి పేద విద్యార్థి కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థులకు యూనిఫామ్స్ అందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.
కార్యక్రమం అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ఏఎంసీ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు.




# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు: జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్.




**నిర్మల్ జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్ అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను ఆయనకు సమర్పించారు.
ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు రాగం సుజాత యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళులు – పేదలకు బియ్యం పంపిణీ, ఆలయంలో గంట కట్టిన బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్పర్సన్ కీర్తిశేషులు రాగం సుజాత యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులు అర్పిస్తూ పేదలకు బియ్యం పంపిణీ మరియు దేవాలయంలో గంట కట్టే కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు.
శేరిలింగంపల్లి నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ క్లబ్ హౌస్ లో కీ.శే. రాగం సుజాత యాదవ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పెద్దలకు బియ్యం ఇవ్వడం మరియు దేవాలయంలో గంట కట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రముఖ వ్యాపారవేత్తలు, శేరిలింగంపల్లి మరియు తదితర ప్రాంతాల నుండి విచ్చేసిన సీనియర్ నాయకులు, పుర ప్రముఖులు మరియు వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ముందుగా అందరూ కీ.శే. రాగం సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ రాగం వారి ఇంట తీరని విషాదం నెలకొందని, మే 9, 1996 నుండి 30 ఏళ్లకు పైగా రాగం నాగేందర్ యాదవ్ జీవితంలో, ప్రజా సేవలో తోడుగా నిలిచిన రాగం సుజాత యాదవ్ ఇక లేకపోవడం తీరని లోటు అన్నారు. కౌన్సిలర్ గా (2000–2005), రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్ పర్సన్ గా రెండు పర్యాయాలు సేవలందించి, మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన గొప్ప సేవా మూర్తి అని కొనియాడారు. ప్రజలకు సేవలు అందిస్తూ మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. రాగం నాగేందర్ యాదవ్ కి ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని వేడుకున్నారు.



“నువ్వు లేని లోటు మాటల్లో చెప్పలేను.. నీ జ్ఞాపకాలతోనే ఇక నా మిగిలిన ప్రయాణం.. మీ కోరిక మేరకు ఇక నా జీవితం ప్రజా సేవకే అంకితం..“ అని రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.
వారి ఆత్మకు శాంతి చేకూరాలని మన సంప్రదాయం ప్రకారం పెద్దలకు బియ్యం ఇవ్వడం, దేవాలయంలో గంట కట్టే కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. పెద్దల దీవెనలు ఆమె ఆత్మకు శాంతిని చేకూరుస్తాయని తెలిపారు. అనంతరం విచ్చేసిన వారందరూ భోజనం స్వీకరించారు.
ఈ కార్యక్రమానికి విచ్చేసి, తమ ఆత్మీయురాలికి నివాళులు అర్పించి, తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాములు యాదవ్, ఎంప్లాయిమెంట్ గోపాల్ యాదవ్, యాదవ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, జాతీయ కార్యదర్శి మహేందర్ యాదవ్, యాదవ్ మహాసభ యువజన విభాగం అధ్యక్షులు యశ్వంత్ రాజ్ యాదవ్, కే. నరసింహ యాదవ్, పాములేటి యాదవ్, తెలుగు సుభాష్ ముదిరాజ్, సంతోష్ కుర్మా, శీను కుర్మా, సుబ్బయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్, సందీప్ యాదవ్, జయ రెడ్డి, రాధా రాణి రెడ్డి, సౌజన్య, శారద, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
జోహార్ రాగం సుజాత యాదవ్ కు జోహార్..!

# రైతులకు ఉలవలు బస్తాలు పంపిణీ



**ఆమడగూరు ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
అమడగూరు మండలం మండలంలోని పులి కుంటపల్లి గ్రామపంచాయతీ సచివాలయం
డిజిటల్ అసిస్టెంట్ హరి వ్యవసాయ అసిస్టెంట్ రోజా పూలుకుంటపల్లి పంచాయతీ సిబ్బంది. అలాగే
గుండు వారి పల్లి పంచాయతీలో ఈరోజు రైతులకు సచివాలయ రైతు కేంద్రంలో. ఉలవలు బస్తాలు పంపిణీ చేయడం జరిగింది . మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది అందులో భాగంగా గుండువారిపల్లి సచివాలయ కేంద్రంలో పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రావణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గుర్రంకొండ తిరుపాల్ పాల్గొనడం జరిగింది తిరుపాల్ మాట్లాడుతూ రైతులకు ఎప్పుడు లేని విధంగా వెన్నుదన్నుగా ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు
అంతేకాకుండా రైతులకు సబ్సిడీతో ఎన్నో రకాలు ఎరువులు విత్తనాలు ఇచ్చి ప్రోత్సహిస్తూ ఉందని పేర్కొన్నారు

# మానవత్వం మరిచిన రెవెన్యూ అధికారులు... లంచం తీసుకొని తప్పుడు ధృవపత్రం ఇచ్చి సరి చేయటానికి మళ్లీ లంచం అడుగుతున్నారు... ఓ తల్లి కన్నీటి పర్యంతం

**కాకినాడ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
ప్రభుత్వ రెవెన్యూ అధికారులు మానవత్వం మరిచిపోయారనిలంచానికేఅధికప్రాధాన్యమిస్తునా రని ఓ సంఘటన తేటతెల్లమవుతోంది. ఓ తల్లి తన కుమారుడు మృతికి సంబంధించి లంచం తీసుకుని ఇచ్చిన తప్పుడు మరణ ధృవపత్రంను సరిచేయాలంటే తిరిగి సరి చేసేందుకు లంచం ఇవ్వాలంటూ కాకినాడ రెవెన్యూ అధికారులు డిమాండ్ చేస్తున్నారని ఓ తల్లి కన్నీటి పర్యంతమయ్యారు. సుమారు ఏడాదిన్నర క్రితం తన కుమారుడు పెన్నాడి నవీన్ హత్యకు గురయ్యారని దీనికి సంబంధించి మరణ ధ్రువీకరణ పత్రం కోసం కాకినాడ అర్బన్ తహశీల్దార్, కాకినాడ ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగినా కనీస స్పందన వారి నుంచి కనిపించకపోగా లంచమే ప్రధాన లక్ష్యంగా డిమాండ్ చేస్తూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించి గ్రీవెన్స్ కార్యక్రమానికి కాకినాడ జగన్నాధపురంనకు చెందిన తల్లి పెన్నాడి విజయ తన కుమారుడు పెన్నాడి నవీన్ మరణ ధ్రువీకరణ పత్రంలో మేల్ (మగ) అని కాకుండా ఫిమేల్ (ఆడ)గా నమోదు అయిందని దాన్ని మార్పు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించింది.
ఈ సందర్భంగా విజయ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విలేకరులకు తన దీన వ్యధను వివరించారు.ఆంధ్రపాలిటెక్నిక్లోడిప్లమా చదువుతున్న తన కుమారుడు నవీన్ 2024 నవంబర్ 30న తేదీన కాకినాడ జగన్నాధపురం ఉప్పుటేరులో శవమై తేలారని చెప్పారు. దీనిపై పోలీసులు హత్య కేసుగా నమోదు చేశారని చెప్పారు తాను నవీన్ మరణ ధ్రువీకరణ పత్రానికి దరఖాస్తు చేసుకుంటే కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తమతో పాటు పై స్థాయి అధికారులకు ఇవ్వాలంటే 20వేల రూపాయలు లంచం తీసుకున్నారని ఆరోపించారు. ఆర్డిఓ ఇచ్చిన మరణ ధ్రువీకరణ పత్రం కొనసాగింపు ఉత్తర్వులలో మగ అని బదులు ఆడ అని నమోదు చేశారని ఆమె చెప్పింది. మగ అనే చోట ఆడ అని నమోదు చేశారని ఇది మార్పు చేయాలని కాకినాడ అర్బన్ తహశీల్దార్, కాకినాడ ఆర్డిఓ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నానని ఆమె చెప్పారు. తిరిగి మరణం ధ్రువీకరణ పత్రంలో మగగా ధ్రువీకరణ చేయాలంటే మరో 20 వేలు లంచం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారని ఆమె చెప్పింది. పోస్టుమార్టం నివేదికలో మేల్ అని నమోదు చేసిన రెవెన్యూ అధికారులు కావాలనే ఫిమేల్ అంటూ నమోదు చేసి తనను మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. తక్షణమే ఇవి విషయం పై జిల్లా అధికారులు కలుగజేసుకొని తన కుమారుడి మరణ ధ్రువీకరణ పత్రం అందించి ఆదుకోవాలని తల్లి విజయ జిల్లా అధికారులను వేడుకున్నారు.



# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**గూడూరు,నెల్లూరు జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
గూడూరు మున్సిపాలిటీ కాన్ఫరెన్స్ హాల్‌లో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అక్షరాంధ్ర వాలంటీర్ టీచర్లు, వెల్ఫేర్ సెక్రటరీలకు ఉల్లాస్ అక్షరాంధ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ట్రైనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో ఏర్పాటు చేయనున్న అక్షరాంధ్ర కేంద్రాల్లో 15 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల వారు లెర్నర్స్‌గా తరగతులకు హాజరుకావచ్చన్నారు. మెప్మా ఆర్పీలు, యాక్టివ్ మెంబర్లు తదితరులు టీచర్లుగా వ్యవహరిస్తూ లెర్నర్స్‌కు వాచక పుస్తకాల ద్వారా పదాలు, వాక్యాలు చదవడం, రాయడం నేర్పించాలని సూచించారు. ప్రతిరోజూ సాయంత్రం కనీసం రెండు గంటల పాటు తరగతులు నిర్వహించాలని తెలిపారు.
మెప్మా సీఏం ఎం. కాంతయ్య మాట్లాడుతూ గూడూరు మున్సిపాలిటీ పరిధిలో 4,500 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అక్షరాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అక్షరాస్యతతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై కూడా లెర్నర్స్‌కు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు లావాదేవీల నిర్వహణ, ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి డిజిటల్ చెల్లింపుల వినియోగంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 2026 నుంచి మార్చి 2027 వరకు తరగతులు నిర్వహించి మొత్తం 100 గంటల శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 2027లో ప్రీ-ఫైనల్ పరీక్ష, మార్చి 2027లో తుది పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సోమశేఖర్, మంజుల, సీఓలు పావని, చందన, డీఈఓ, ఆర్పీలు, వెల్ఫేర్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# పోషక ఆహారంపై మాట ముచ్చట

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:లోకేశ్వరం**
లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని మహిళా మోర్చా జిల్లా కో కన్వీనర్ తోకల సరస్వతి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లను పరిశీలించి అంగన్వాడి బాలులతో మాట ముచ్చట చేశారు. అనంతరం సరస్వతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని బాలలకు ఇస్తున్న పోషకాహారాలపై బాలలకు అడగడం జరిగిందని బాలలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి టీచర్లకు తెలిపారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం పాలు గుడ్లు తదితర పౌష్టికాహారంఅందిస్తుందని విద్యార్థులకు నిరంతరం అందిస్తున్నామని అంగన్వాడి టీచర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామల అంగన్వాడీ టీచర్లు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ ఫైళ్లపై ఎమ్మెల్యే సంతకాలు



**వేల్పూర్ మండలం వార్తలోకం న్యూస్ సెప్టెంబర్28**

బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ లోని తన నివాసంలో తాసిల్దార్ సమక్షంలో మంజూరుకు సిద్ధంగా ఉన్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ ఫైళ్ల పై సంతకాలు చేశారు. ఫైళ్లను పెండింగ్లో పెట్టకుండా ప్రభుత్వానికి ఫైల్ నన్ను వెంటవెంటనే పంపాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ పేదింటి ఆడపడుచుల ఈ పథకం ద్వారా వివాహాలకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు గా ఎమ్మెల్యే వేముల చెప్పారు.

# సీఎం పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎస్పీ మహేష్ బి గితె, వివిధ శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష



**రాజన్న సిరిసిల్ల, జిల్లా వార్త లోకం ప్రతినిధి సెప్టెంబర్ 28**

ఈ నెల 30వ తేదీన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్... ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో సోమవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించనున్నారని తెలిపారు. పోలీస్ అధికారులు హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్ స్థలంలో బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు.

ఈఈ ఆర్ అండ్ బీ హెలిప్యాడ్, స్థభ స్థలం వద్ద స్టేజ్, పార్కింగ్ ఏర్పాట్లు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి పారిశుధ్య పనులు, తాగు నీటి సరఫరా కోసం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్ పీ డీ సీ ఎల్ అధికారులు విద్యుత్ సరఫరా ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని పనులు గడువులోగా ఆయా శాఖల అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో జీవో నంబర్ 1 నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అక్రమ బడి, వసతిగృహాన్ని సీజ్ చేయాలి: కలెక్టరేట్ ప్రజావాణిలో ఆర్టీఐఎస్ఎస్ విన్నపం



**దేవరకొండ నియోజకవర్గం ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలను, న్యాయస్థానాల ఉత్తర్వులను పూర్తిగా తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాల, అనుమతి లేని వసతిగృహ భవనాన్ని వెంటనే మూసివేసి ముద్రవేయాలని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ, ఆర్టిఐ ఎస్ఎస్, జాతీయ అధ్యక్షుడు కేతావత్ బాబురామ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల వినోద్ కుమార్ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి అధికారిక ఉత్తర్వులు, సెక్షన్లతో కూడిన సమగ్ర వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం పాల్పడుతున్న చట్ట ఉల్లంఘనలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు, కోర్టు ఉత్తర్వులు, శాఖాపరమైన ఆదేశాల ధిక్కరణ: సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలో ‘ఎస్వీఆర్‘ బ్రాండ్ పేరును ఉపయోగించకూడదని రంగారెడ్డి జిల్లా వాణిజ్య న్యాయస్థానం 11.08.2025 నాటి సి.ఓ.ఎస్. నెంబర్. 21/2024 (ఐ.ఏ. నెంబర్. 292/2024) ఉత్తర్వుల ద్వారా శాశ్వత నిషేధాజ్ఞలు ఇంజంక్షన్ జారీ చేసింది. అలాగే పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల (ఆర్ జె డి ఎస్ ఇ) హైదరాబాద్ జారీ చేసిన ప్రొసీడింగ్స్ ఆర్ సి నెంబర్. 3668/ఏ2/2025 (తేదీ: 21.07.2026 & 01.08.2026) ప్రకారం సదరు పేరును తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ యాజమాన్యం బేఖాతరు చేస్తోందని మండిపడ్డారు. అంతేకాకుండా తెలంగాణ ఉన్నత న్యాయస్థానం 04.05.2026 నాటి డబ్ల్యూ.పి నెంబర్. 12250/2026 తీర్పును సైతం ధిక్కరిస్తూ తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జీవో నం. 1, జీవో నం. 91 ఉల్లంఘన: పాఠశాలల గుర్తింపు మరియు నిర్వహణకు సంబంధించిన జీవో నంబర్ 1 మరియు జీవో నంబర్ 91 నిబంధనల ప్రకారం ప్రభుత్వ ముందస్తు అనుమతి, గుర్తింపు లేకుండా కొత్త పేరుతో తరగతులు నడపడం గానీ, ప్రవేశాలు అడ్మిషన్లు చేపట్టడం గానీ పూర్తిగా చట్టవిరుద్ధమని వారు స్పష్టం చేశారు. వాల్టా చట్టం ఎఫ్‌టీఎల్ ఆక్రమణ నీరు,భూమి,చెట్ల పరిరక్షణ చట్టం (వాల్టా చట్టం, 2002) నిబంధనలను కాలరాస్తూ, చెరువు పూర్తి స్థాయి నీటి మట్టం (ఎఫ్‌టీఎల్) మరియు పరిసర రక్షణ ప్రాంతంలో బఫర్ జోన్ పాఠశాల భవనాన్ని నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం: విద్యా హక్కు చట్టం ఆర్టిఇ యాక్ట్, 2009 నిబంధనలకు విరుద్ధంగా అగ్నిమాపక శాఖ అనుమతులు ఫైర్ సేఫ్టీ ఎన్ఓసి, భవన పటిష్టత ధ్రువీకరణ పత్రాలు లేకుండా అక్రమంగా వసతిగృహం నిర్వహిస్తూ వందలాది మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారు గతంలోనే జిల్లా కలెక్టర్ 03.08.2026 నాడు స్వయంగా “డి ఇ ఓ ఎంక్వయిర్ & టేక్ యాక్షన్“ అని లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అలాగే 24.09.2026 నాడు చట్టబద్ధమైన నోటీసు అందజేసినా జిల్లా విద్యాశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక లోతైన లోపాలు, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నాయని వారు ఆరోపించారు. కలెక్టర్ తక్షణ ఆదేశాలు తదుపరి చర్యల హెచ్చరిక చేశారు మరియు ఈ సమగ్ర వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్, విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారికి అధికారిక ఎండార్స్‌మెంట్ ఆదేశాలు డి ఇ ఓ, నల్గొండ - తేదీ 28.09.2026 జారీ చేశారు. వారం రోజుల్లోగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాల, వసతిగృహ ప్రాంగణాన్ని సీజ్ చేసి, అక్రమ అనుమతులపై నిఘా మరియు అవినీతి నిరోధక శాఖ విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో ఉన్నత న్యాయస్థానంలో కోర్టు ధిక్కార పిటిషన్, ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేయడంతో పాటు తెలంగాణ లోకాయుక్తను ఆశ్రయిస్తామని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నాయకులు స్పష్టం చేశారు.

# శ్రీ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉచిత దంత వైద్య శిబిరం



**గన్నవరం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**

స్థానిక శ్రీ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చిన్నవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ మెడికల్, డెంటల్ కాలేజ్ వారి సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. పాఠశాల విద్యార్థులకు చిన్నతనం నుంచే నోటి పరిశుభ్రత, దంత సంరక్షణపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పిన్నమనేని సిద్ధార్థ కాలేజీకి చెందిన నిపుణులైన దంత వైద్యుల బృందం పాల్గొని, విద్యార్థులందరికీ ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సూరి పవన్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుతో పాటు వారి శారీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల క్షేమాన్ని కాంక్షిస్తూ ప్రతి సంవత్సరం నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లుగానే, ఈ ఏడాది కూడా ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు చిన్నతనం నుంచే దంతాల రక్షణ పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ శైలజ రాజరాజేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆరోగ్యమే మహాభాగ్యమని, అందులోనూ దంతాల పరిశుభ్రత అత్యంత కీలకమని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఏటా తమ పాఠశాల విద్యార్థుల కోసం ఎంతో బాధ్యతగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందిస్తున్న చిన్నవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ యాజమాన్యానికి, వారి వైద్య బృందానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా “మయూఖ” సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్, అక్టోబర్ 9న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**

పాయల్ చెంగప్ప ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా “మయూఖ”. ఈ చిత్రాన్ని ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై శశిధర్ నల్ల నిర్మిస్తున్నారు. శ్రీ తేజ్ ఎస్.కె. దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న “మయూఖ” సినిమా అక్టోబర్ 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

మాస్టర్ షణ్ముఖ చరణ్ మాట్లాడుతూ – “మయూఖ” చిత్రంలో వీరు పాత్రలో నటించాను. ఈ క్యారెక్టర్ మీ అందరికీ నచ్చుతుంది. ఈ చిత్రంలో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్ గారికి, ప్రొడ్యూసర్ గారికి థ్యాంక్స్. అన్నారు.

బేబి మది నస్రీన్ మాట్లాడుతూ – “మయూఖ” చిత్రంలో నేను మయూఖ చిన్నప్పటి రోల్ చేశాను. ట్రైలర్ మీకు నచ్చిందని భావిస్తున్నాం. ఈ సినిమాను తప్పకుండా థియేటర్స్ లోనే చూడాలి. అలాంటి మంచి కంటెంట్ తో ఈ మూవీ వస్తోంది. అక్టోబర్ 9న మా చిత్రాన్ని థియేటర్స్ లో చూడాలని కోరుతున్నాం. అన్నారు.

నటుడు నానాజీ కర్రి మాట్లాడుతూ – ఈ చిత్రంలో సెక్యూరిటీ రవి క్యారెక్టర్ లో నటించాను. “మయూఖ” నా కెరీర్ లో వచ్చిన మంచి అవకాశంగా భావిస్తున్నా. మయూఖగా పాయల్ పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. అన్నారు.

నటుడు దేవ్ డి మాట్లాడుతూ – “మయూఖ” ట్రైలర్ చాలా బాగుంది. ట్రైలర్ ను ఆకట్టుకునేలా కట్ చేశారు. ఈ సినిమాలో ఎస్ ఐ దేవ్ గా మీ అందరి ముందుకు రాబోతున్నా. మా అందరి దగ్గర నుంచి డైరెక్టర్ గారు మంచి పర్ ఫార్మెన్స్ తీసుకున్నారు. ఇలాంటి అవకాశం కోసం నాలుగేళ్లుగా వేచి చూస్తున్నా. మా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

నటుడు రఘు వాసిరెడ్డి మాట్లాడుతూ – ఈ చిత్రానికి పనిచేసిన ప్రతి ఒక్కరూ ప్యాషనేట్ గా వర్క్ చేశారు. ఈ సినిమాలో అందరూ హీరోలే అందరూ విలన్సే అనుకోవచ్చు. నాకు ఈ చిత్రంలో ఒక మంచి రోల్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. అన్నారు.

నటుడు అభిలాష్ అడ్డ మాట్లాడుతూ – మా “మయూఖ” సినిమాకు అన్నీ తానై మా డైరెక్టర్ గారు తెరకెక్కించారు. ప్రతి క్రాఫ్ట్ బాగుండేలా చూసుకున్నారు. ఈ సినిమా మా అందరి




జీవితాల్లో వెలుగు తీసుకొస్తుందని నమ్ముతున్నాం. మా మూవీకి హీరో అయిన పాయల్ పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ శశిధర్ నల్ల మాట్లాడుతూ – మా సినిమా ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. “మయూఖ” సినిమా అద్భుతంగా వచ్చింది. ట్రైలర్ లాగే సినిమా కూడా మీ అందరినీ ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాం. ఈ సినిమా తర్వాత మా హీరోయిన్ పాయల్ ను అందరూ మయూఖ అని పిలుస్తారు. అంత బాగా పర్ ఫార్మ్ చేసింది. ఈ సినిమా కోసం పాయల్ చాలా హార్డ్ వర్క్ చేసింది. మా సినిమాకు ఎ టు జడ్ అన్నీ తానై చూసుకున్నాడు మా డైరెక్టర్ శ్రీ తేజ్. ఎంతో కష్టపడి మా సినిమాను ఈ స్టేజ్ కు తీసుకొచ్చిన డైరెక్టర్ ను అప్రిషియేట్ చేస్తున్నాను. మా సినిమాకు పనిచేసిన వాళ్లంతా ఇది తమ సినిమా అనుకుని కష్టపడ్డారు. కంటెంట్ బాగుంటే మన తెలుగు ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు. అలాంటి కంటెంట్ మా సినిమాలో ఉంది. అదే నమ్మకంతో మా చిత్రాన్ని అక్టోబర్ 9న దసరా సెలవుల్లో వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నాం. మీరంతా ఆదరిస్తారని నమ్ముతున్నాం. అన్నారు.

హీరోయిన్ పాయల్ చెంగప్ప మాట్లాడుతూ – “మయూఖ” ఫీమేల్ ఒరియెంటెడ్ థ్రిల్లర్ మూవీ. ఇప్పుడు సినిమాల పరిస్థితి ఎలా ఉందో మనం చూస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో ఒక ఫీమేల్ ఒరియెంటెడ్ మూవీ చేయాలంటే ధైర్యం ఉండాలి. అలాంటి గట్స్ తో మా ప్రొడ్యూసర్ శశిధర్ గారు ఈ సినిమా ప్రొడ్యూస్ చేశారు. డైరెక్టర్ గారు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. కథ వింటున్నంత సేపూ థ్రిల్ ఫీల్ కలిగింది. కొన్ని పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు ఆ అమ్మాయి ఎలా రియాక్ట్ అవుతుంది అనేది గూస్ బంప్స్ తెప్పించింది. ఈ సినిమా మీకు కొత్త ఫీల్ కలిగిస్తుంది. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని గట్టి నమ్మకంతో ఉన్నాం. అక్టోబర్ 9న థియేటర్స్ లో చూడండి. అన్నారు.

డైరెక్టర్ శ్రీ తేజ్ ఎస్ . కె. మాట్లాడుతూ – మా పేరెంట్స్ నాపై పెట్టుకున్న నమ్మకం వల్లే నేను ఇండస్ట్రీలోకి వచ్చాను. యూఎస్ నుంచి అన్నీ వదిలేసి సినిమాల్లోకి వస్తామంటూ ఏ పేరెంట్స్ ఒప్పుకోరు. కానీ వీడు క్రియేటివ్ గా ఏదో సాధిస్తాడని నమ్మారు. ఇక మయూఖ మూవీకి వస్తే నేను సబ్జెక్ట్ చెప్పినప్పుడు నన్ను, నా స్క్రిప్ట్ ను నమ్మి పాయల్ మూవీ ఒప్పుకున్నారు. మా ప్రొడ్యూసర్ శశిధర్ గారు నాకు దర్శకుడిగా తొలి అవకాశం కల్పించారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా. మా సినిమాకు వర్క్ చేసిన వాళ్లంతా ఒక ప్యాషన్ తో పనిచేశారు. నాకు ఎంతో సపోర్ట్ గా నిలిచారు. తెలుగు చిత్రాల్లో “మయూఖ” లాంటిది అరుదుగా వస్తుందని చెప్పగలను. హాలీవుడ్, కొరియన్ మూవీలా కలర్ గ్రేడింగ్ చేశాం. మీకు ట్రైలర్ లో ఆ క్వాలిటీ కనిపిస్తుంటుంది. మీరు మా సినిమా కోసం థియేటర్ కు వెళ్తే సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎక్సిపీరియన్స్ ఇస్తామని హామీ ఇస్తున్నా. ప్రేక్షకులకు ఒక డిఫరెంట్ ఎక్సిపీరియన్స్ ఇవ్వాలనే ఈ సినిమా రూపొందించాను. అక్టోబర్ 9న థియేటర్స్ కు వచ్చి మా సినిమాను ఎంజాయ్ చేయాలని కోరుతున్నా. అన్నారు.

నటీనటులు – పాయల్ చెంగప్ప, బిగ్ బాస్ ఫేమ్ అమన్ మసూద్, దేవ్ డి, మురళీధర్ గౌడ్, లావణ్య రాణి, చరిశ్మ దబ్బార, జాను వర్మ, నానాజీ కర్రి, రఘు వాసిరెడ్డి, అభిలాష్ అడ్డ, వి.ఎస్. రాజు, మది నస్రీన్, బేబి మాన్వీ, మాస్టర్ షణ్ముఖ చరణ్, శశి కదిరి, రాంబాబు రామిశెట్టి, పవన్ లక్కిరెడ్డి, మణిసాయి, సత్య విఠల్, ప్రశ్విత చౌదరి నల్లా, వేగి నాయుడు, శ్రీధర్, మణికంఠ

టెక్నీషియన్స్

---------------------

ఆర్ట్ – బ్రహ్మనాథ్ ఎ పాటిల్
కాస్ట్యూమ్స్ – లావణ్య రాణి కాంద్రేగుల
ఎడిటర్ – శరత్. జె
డీవోపీ – ఫర్హాన్ వడక్కం
మ్యూజిక్ – శిబి మాత్యూ అలెక్స్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – డి.గిరీష్ రెడ్డి
లైన్ ప్రొడ్యూసర్ – తేజ తోట
కో ప్రొడ్యూసర్ – మనోజ్ పోల
ప్రొడ్యూసర్ – శశిధర్ నల్ల
డైరెక్టర్ – శ్రీ తేజ్ ఎస్ కే
డిజిటల్ పీ ఆర్ ఓ : సూరపనేని మురళి కృష్ణ
పీఆర్ఓ – గాండ్ల శ్రీనివాస్ ( జి. ఎస్. మీడియా )

# అల్లీ పురం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాలు

**నెల్లూరు జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**

చిల్లకూరు మండలం, చింతవరం గ్రామం, అల్లిపురం అంగన్వాడీ కేంద్రం లో సీడీపీఓ మహబూభి ఆదేశాల మేరకు ఈరోజు పోషణ మాస ఉత్సవాలు,అంగన్వాడీ ఉత్సవాల సందర్భంగా చిలుకూరు మండలం చింతవరం గ్రామ పరిధిలోని అల్లిపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలనుఘనంగానిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీలు, తల్లులు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పోషకాహారం యొక్క ప్రాధాన్యత, రోజువారీ ఆహారంలో ఏయే పోషక పదార్థాలను చేర్చుకోవాలి, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు సూపర్ వైజర్ శివ జ్యోతి అవగాహన కల్పించారు. అదేవిధంగా చిన్నారులకు వయస్సుకు తగిన సమతుల్యమైన మరియు పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక అభివృద్ధికి ఎలా తోడ్పడుతుందో తల్లులకు వివరించడం జరిగింది. అంగన్వాడీ ప్రీస్కూల్



పిల్లలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపిస్తున్న తల్లులను అభినందిస్తూసన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపిస్తూ, వారి విద్యాభివృద్ధి మరియు ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్న తల్లులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల సేవలను కూడా తల్లులు అభినందించారు. అల్లిపురం అంగన్వాడీ కార్యకర్త జయమ్మ, చింతవరం అంగన్వాడీ కార్యకర్త అలాగే సుమతి, శాంతి తదితర అంగన్వాడీ కార్యకర్తలను తల్లుల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సాయమ్మ, అరుణ, అమరావతి, సుమతి, శాంతి, రేణుక, అల్లిపురం జయమ్మ, అల్లిపురం ఎస్.టీ. వెంకట్రావణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన బిజెపి మండల నాయకులు

**పాములపాడు ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**

భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25సంవత్సరాలు(పాతికేళ్ళు)పూర్తిచేసుకున్న సందర్భంగా, ఆయన 76వ జన్మదినాన్ని పురస్కరించుకునిబీజేపీఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త సేవా కార్యక్రమాల్లో భాగంగా “సేవా నా వంతు సహకారం” కార్యక్రమాన్ని పాములపాడు మండలంలో నిర్వహించారు.

రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు సూచనలతో పాములపాడు మండల బీజేపీ అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక వైద్యులు గ్రామాల్లోని, నిరుపేదలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితముగా పంపిణీ చేయడం జరిగింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్





మాట్లాడుతూప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. సమాజంలోని నిరుపేదలు, పేదలు, అవసరమైన వారికి అండగా నిలవడమే బీజేపీ సేవా కార్యక్రమాల ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఆరోగ్యం విషయంలో ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేని వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసి మా వంతు సహకారం అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాం” అని అన్నారు.

అనంతరం మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ “ప్రజాసేవే ధ్యేయం.. అంత్యోదయమే మన సంకల్పం” అనే స్ఫూర్తితో బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాములపాడు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ డి.సావిత్రి, ఆరోగ్య ఉప సిబ్బంది ఎంపీహెచ్ఎస్ రత్నమ్మ, ఏఎన్ఎం హిస్టో రాణి, ఆశా వర్కర్ మద్దమ్మ, పిటిఎస్ రవి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణయ్య, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిజంగా ప్రేమేనా...నీ అపోహనా?




**త్రైనెట్ న్యూస్ ప్రత్యేక కథనం:**

స్కూలుకు వెళ్లే ఒక అమ్మాయి తను చదువు మీద ఆసక్తి చూపలేకపోతున్నానని, ఒంటరితనంగా ఫీల్ అవుతున్నానని, చనిపోవాలన్నంత బాధగా ఉందని కౌన్సిలింగ్ కోసం ఒకసారి నా దగ్గరికి వచ్చింది. అంతగా ఆమెను వేధిస్తున్న సమస్య ఏంటి అని అడిగాను. నా ప్రశ్నకు సమాధానంగా తను ఇలా చెప్పసాగింది "పాఠశాలలో చదివే ఒక అబ్బాయి ప్రతిరోజు పాఠశాలకు వెళ్లేటప్పుడు నా పక్కనుండే బైక్ మీద వెళుతూ నన్ను చూసేవాడు. పండగలప్పుడు, నా పుట్టినరోజు నాడు చాక్లెట్స్ గిఫ్ట్ గా ఇచ్చేవాడు. నేను వేసుకున్న డ్రెస్సు రంగు లాంటి రంగు ఉన్న షర్ట్ ధరించేవాడు, నేను తనను చూడగానే నవ్వే వాడు. అంతగా నన్ను ప్రేమించిన ఆ వ్యక్తి ఇప్పుడు నన్ను పట్టించుకోవడం మానేశాడు. నేను ఒంటరిదాన్ని అయిపోయానని బాధగా ఉంది. చదువు మీద ఆసక్తి చూపెట్టలేక పోతున్నాను. నాకు బ్రతకాలని లేదు" అని నాకు చెప్తూ ఏడ్చేసింది.

అదంతా విన్న తర్వాత ఆ అమ్మాయిని నేను ఇలా ఒక ప్రశ్న అడిగాను "నిజంగా ఇదంతా ప్రేమేనా లేక నీ అపోహనా?" అని. ఆ అమ్మాయి ఒక్క క్షణం ఆ ప్రశ్న విని ఆశ్చర్యపోయింది. ఏమి మాట్లాడాలో ఆమెకు అర్థం కాలేదు.

అప్పుడు నేను ఆమెతో ఇలా అన్నాను. "నువ్వు ఏ రోజైనా, పాఠశాల విడిచిన తర్వాత సాయంత్రం ఇంటికి వెళ్లడం ఒక గంట ఆలస్యమైంది అనుకో. అప్పుడు మీ అమ్మగారు తన కూతురికి ఏమైందో అని కంగారుపడి ఇంట్లో అటు ఇటు తిరుగుతూ మీ తండ్రికి ఫోన్ చేసి ఏం జరిగిందో కనుక్కోమని చెప్తుంది. అది తల్లి ప్రేమ.

ఆ విషయం తెలిసిన మీ నాన్నగారు నీకు ఏమైందో, ఆలస్యం ఎందుకు అయిందో తెలుసుకోవడానికి మీ పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుల దగ్గర వాకబు చేస్తాడు, ఇది తండ్రి ప్రేమ.

నీ స్నేహితురాళ్ళ ఇంటికి వెళ్లి, ఏం జరిగిందో కనుక్కునే ప్రయత్నం చేస్తూ, నువ్వు ఇంటికి వచ్చేవరకు కంగారుపడుతున్న అమ్మను ఓదారుస్తుంది నీ చెల్లి/అక్క లేదా తమ్ముడు/అన్న. ఇది తోబుట్టువు ప్రేమ.

వీళ్ళందరికీ నీ మీద ప్రేమ ఉండడానికి ఒక కారణం ఉంది. తల్లి నిన్ను తొమ్మిది నెలలు మోసి నీకు జన్మనిచ్చింది. తండ్రి రక్తం పంచుకొని పుట్టిన బిడ్డవు నువ్వు. తనతో పాటు ఒకే ఇంట్లో, ఒకే తల్లిదండ్రుల దగ్గర సుఖదుఃఖాలు పంచుకుంటూ తోడుగా నిలిచిన తోబుట్టువి. కాబట్టి వీళ్ళందరూ నీ మీద ప్రేమ చూపెడతారు. కానీ నీకు ఏ బంధుత్వం లేని ఒక బయట వ్యక్తి నీ మీద ఏ కారణంతో ప్రేమ చూపెడతాడు?

అసలు తను బైకు మీద నీ పక్కనుండి వెళ్లడం, నువ్వు వేసుకున్న రంగు దుస్తులను ధరించడం, నిన్ను చూసినప్పుడు నవ్వడం ఇదంతా ప్రేమ కాదు. కేవలం అది ప్రేమ అని నువ్వు భ్రమ పడడం మాత్రమే.

ప్రేమంటే నీ కష్టం తెలుసుకొని, అలాంటి సమయంలో నీకు తోడుగా నిలబడటం, నీకు ఇబ్బంది కలగకుండా తనను తాను మార్చుకోగలగడం, నీ భవిష్యత్తు కోసం ఆలోచించగలగడం, తెలియక చేసే నీ పొరపాట్లను క్షమించగలగడం. అంతేగానీ తల్లిదండ్రుల పైసలతో కొన్న బైకు మీద కొత్త కొత్త బట్టలు వేసుకొని, ఎలాంటి లక్ష్యం లేకుండా, నీ చుట్టూ తిరగడం ప్రేమ ఎలా అవుతుంది? ఒక్కసారి ఆలోచించు. రేపు నీకు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే హాస్పటల్లో ఎన్ని రోజులైనా నీ పక్కన ఉండగలడా? అక్కడ అయ్యే ఖర్చు అంతా భరించగలడా? నీకోసం, కుటుంబాన్ని నడపడం కోసం కష్టపడి పని చేసి డబ్బు సంపాదించగలడా? నిన్ను సంతోషంగా ఉంచాలంటే నీకు అసలు ఏం కావాలో అది తీసుకువచ్చేలా కనీస ప్రయత్నం చేయగలడా? నీ సమక్షంలోనే తన సంతోషాన్ని చూడగలడా? కేవలం సినిమాల్లోనూ, సోషల్ మీడియాలోనూ అమ్మాయిల వెంట తిరగడాన్ని చూసి అదే ప్రేమనుకుంటున్నారు.

ఏది ప్రేమో, ఏది భ్రమో విచక్షణ చేయగల వయసు నీకు ఇంకా రాలేదు. అప్పటివరకు నీ చదువు మీద దృష్టి పెట్టు. బాగా చదువుకుని, ఒక మంచి ఉన్నత స్థానంలో నువ్వు నిలబడి, ఇన్ని రోజులు నీకోసం కష్టపడిన నీ తల్లిదండ్రులని నువ్వు బాగా చూసుకోగలిగిన రోజు ఏది ప్రేమ ఏది భ్రమ అనేది నీకు అర్థమవుతుంది. అప్పటివరకు చదువు తప్ప ఇతర విషయాల మీదకు దృష్టి మరల్చకు.

**చివరగా ఒక్క మాట**: ఒక మంచి ఉద్యోగం సాధించి, నీ కాళ్ళ మీద నువ్వు నిలబడగలిగేంతటి ఆర్థిక స్థితికి నువ్వు రావాలి. అప్పుడు నువ్వు గెలిచినట్టు. ఒక బొట్టు బిళ్ళ కొనుక్కోవడానికి పది రూపాయలు ఇవ్వండి అని నీ భర్త దగ్గర చేయి చాచే పరిస్థితికి నువ్వు వచ్చినప్పుడు నువ్వు ఓడిపోయినట్టే. భర్త నిన్ను నీ పిల్లలని చూసుకున్నా, చూసుకోలేని పరిస్థితిలో ఉన్నా, నీ కుటుంబాన్ని నువ్వే ముందుండి నడపగల ఆర్థిక స్తోమత, మానసిక స్థిరత్వం నువ్వు సాధించగలగడమే నీ విజయం.

ప్రేమ ఎప్పుడూ మాటల్లో కాదు, ఎదుటివారి చేతల్లో కనపడుతుంది. నీ కోసం ఏమేం చేస్తా అన్నాడో కాదు, ఏం చేశాడో చూడు. ఏం చేయగలడో ఆలోచించు.

M. Jaya Krishna Reddy
M.S. (Counselling & Psychotherapy)
Motivational Speaker
Cell: 9640 21 55 41

# పట్టభద్రుల ఓటర్ల నమోదును సద్వినియోగం చేసుకోవాలి
## పద్మారావునగర్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నేత గుర్రం పవన్‌కుమార్ గౌడ్

**హైద్రాబాద్ , త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**

సెప్టెంబర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పద్మారావునగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ సూచించారు. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్, వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల నమోదు ప్రక్రియకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో సోమవారం పద్మారావునగర్‌లో ప్రత్యేక నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పవన్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పూర్తి చేసి మూడేళ్లు నిండిన అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. అర్హత ఉన్నప్పటికీ ఓటరుగా నమోదు కాకుండా ఎవరూ అవకాశాన్ని కోల్పోవద్దన్నారు. యువత, పట్టభద్రులు తమ చుట్టుపక్కల అర్హులైన వారికి నమోదు



ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.

ప్రత్యేక శిబిరం ద్వారా అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియ, అవసరమైన వివరాలు, దరఖాస్తు విధానంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు భాగస్వాములు కావడానికి ఓటు హక్కు కీలకమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని పవన్‌కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# మెట్టుగూడ జిల్లా సెక్రెటరీ రాజేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఐ
## – ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా కొత్త ఓటర్లుకి ఫామ్స్ 6 డిస్ట్రిబ్యూషన్




**త్రైనెట్ న్యూస్ హైదరాబాద్‌సెప్టెంబర్ 28/09/2026**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రిజర్వేషన్ (ాxు=) – 2026 లో భాగంగా నేడు సికింద్రాబాద్ నియోజకవర్గం / మెట్టుగూడ డివిజన్ ది సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ గఇంటెన్స ఫాన్స్ -6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

ప్రజలందరూ దీూా లకు సహకరించి, తమ ఓటు హక్కును సరిచూసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కోరడమైనది.

ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి ర్యాల సురేఖ రాజేందర్ యాదవ్ మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి కాంగ్రెస్ నాయకలు మల్లికార్జున, గడ్డం మహేందర్, టెంపుల్ శ్రీనివాస్ ,రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్య పరిష్కారానికి రీసర్వే ఏకైక మార్గం
## ప్రతి జిల్లాలో70 రెవెన్యూ గ్రామాలతో తొలి దశ సర్వే

**-నక్షాలు లేని మరో 413 గ్రామాల్లోనూ సమగ్ర భూసర్వే**
**-దశాబ్దాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ భారతి లక్ష్యం**
**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**

రాష్ట్రంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూసర్వే ఏకైక పరిష్కారమార్గమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గనిర్ధేశం ప్రకారం భూసమస్యలకు సంబంధించి దీర్ఘకాలిక సమస్యల్లో కొన్నింటిని ఇప్పటికే పరిష్కరించడం జరిగిందని త్వరలో మరికొన్నింటికి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా నాలుగు గోడల మధ్య ఆలోచన చేయకుండా ప్రజల కోణంలో ఆలోచన చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి గారు వివరించారువనపర్తిలో సోమవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , హౌసింగ్ అంశాలపై సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రంలో ధరణి చట్టం వలన ప్రజలకు కలిగిన అసౌర్యాలు,అవస్థలను రూపుమాపుతూ భూభారతి పోర్టల్ లో పేర్కొన్నవిధంగా భూధార్ కార్డులను అందించడమే ధ్యేయంగా ఈ ప్రజా ప్రభుత్వం సర్వే కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.



భూ భారతి కింద 70 రెవెన్యూ గ్రామాలను తొలి దశలో సర్వేకు ఎంపిక చేయగా, రాష్ట్రంలో నక్షాలు అందుబాటులో లేని సుమారు 413 రెవెన్యూ గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేసే కార్యక్రమంచేపడుతున్నామని మంత్రి వెల్లడించారు.

భూ సర్వేను వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను ప్రభుత్వం పెద్ద ఎత్తునసమకూర్చిందని మంత్రి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతో పాటు రెండో దశలోనూ అదనపు రోవర్లను సమకూర్చి, జిల్లాల వారీగా అవసరానికి అనుగుణంగా అందిస్తున్నామని చెప్పారు.

అలాగే వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సర్వేయర్లు ఎలాంటి రాజకీయ ప్రచారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా సాగులో ఉన్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల సమస్యలను కూడా గుర్తించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల్లోని లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి గ్రామీణ ప్రాంత సమస్యలకు సమగ్ర సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రికార్డులు, మ్యాపులను ఆధునీకరించడం భూ భారతి లక్ష్యమన్నారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తులపై గతంలో విస్తీర్ణానికి సంబంధించిన స్పష్టమైన మ్యాపింగ్ లేకపోయిన సందర్భాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఇకపై సర్వే ద్వారా ఆ ఆస్తి ఎన్ని గజాల్లో ఉంది, దాని హద్దులు ఎక్కడున్నాయి అనే వివరాలను మ్యాప్‌తో సహా రికార్డుల్లో పొందుపరుస్తామని తెలిపారు. భూ భారతి చట్టం అబాది, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక రికార్డులు నిర్వహించడం, వాటి మూలలను జియో–కోఆర్డినేట్లతో మ్యాప్ చేయడం కోసం నిబంధనలు కలిగి ఉందని వివరించారు.

ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలకు తావులేదులి

భూ సమస్యల పరిష్కారంతో పాటు పేదల సొంతింటి కలను సాకారం చేయడంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను కూడా లక్ష్యబద్ధంగా పూర్తి చేస్తామని చెప్పారు. రెండో విడతలో నిర్మాణం ప్రారంభించే ఇళ్లలో గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పేదల ఇళ్లకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. "ఊరు గుడిసె లేని రాష్ట్రం" చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు.రెండో విడతలో అవకాశం రాని అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆర్థిక పరిస్థితులు ఎన్ని సవాళ్లు ఎదురైనా మూడో విడత, నాలుగో విడతల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
## రూ. 60 కోట్లతో 50 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు

**-రూ. 450 కోట్లతో 1.30 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు జమ**
**-నవంబర్ నుంచి 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం**
**-ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పెంపు**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**

రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో బీసీ సంక్షేమ శాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బాలామాయదేవి, ఎంజేపీ సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, పద్మ, ఇందిరా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ, ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకే (డీబీటీ పద్ధతి ద్వారా) జమ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ నూతన విధానం ద్వారా



ఇప్పటివరకు 1,30,000 మంది విద్యార్థులకు 450 కోట్ల నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం ఏ నెలకు ఆ నెల ఖచ్చితంగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు.

**60 కోట్లతో 'కాటమయ్య రక్షణ కవచాలు'**

గీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'కాటమయ్య రక్షణ కవచాలు' పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్స్ మంజూరు కాగా, ఇప్పటికే 40 వేల కిట్లను అందించినట్లు వివరించారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికి కూడా శిక్షణ పూర్తయ్యాక కాటమయ్య రక్షణ కవచం కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ పథకం కోసం మొత్తం ?60 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

**నవంబర్‌లో 'రాజీవ్ యువ వికాసం'**

రాష్ట్రంలోని బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉన్నతి కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని నవంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అధికారులను సూచించారు. ఎంజేపీ (మహాత్మా జ్యోతిబా పూలే) గురుకులాల్లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. గురుకుల విద్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా, ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద మొదటి, రెండవ విడతల (ఇన్‌స్టాల్‌మెంట్స్) రూపంలో 180 మంది విద్యార్థులకు 18 కోట్ల 40 లక్షల నిధులను విడుదల చేశామని చెప్పారు. అర్హులైన విద్యార్థులందరికీ అవకాశం కల్పించేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# విద్య కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం
## మోదీ ఎలక్షన్ కమిషన్ ను ఉపయోగించుకుంటున్నారు

**సర్ గో బ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావాలి సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రతిదిన్ మీడియా నెట్వర్క్ , అస్సాం ఆధ్వర్యంలో నిర్వహించిన ది కాంక్లేవ్ 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం నాణ్యమైన విద్య, న్యూట్రిషన్ ఆహారం అందించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

చదువు వల్లే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి చేరుకున్నారని చెప్పారు.

చదువుకోవడం వల్లే మన్మోహన్ సింగ్ ప్రధాని స్థాయికి ఎదిగారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

అబ్దుల్ కలాం రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించడమే మా మొదటి ప్రాధాన్యత అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. అందుకే ప్రైవేటుకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12 గా తరగతి వరకు ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం వివరించారు. 12 వ తరగతి తర్వాత స్కిల్స్ కు

అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.

అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. దీనికి

ఆనంద్ మహీంద్రా ను బోర్డ్ చైర్మన్ గా




నియమించాం అని ఆయన తెలిపారు. ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశామని, టాటా గ్రూప్స్ తో ఒప్పందం చేసుకుని ఏటీసీలో శిక్షణ అందిస్తున్నాం వివరించారు. భవిష్యత్ లో బ్లూకాలర్ జాబ్స్ కు ఎక్కువ డిమాండ్ ఉంటుందని తెలిపారు. జపాన్, జర్మనీ, సౌత్ కొరియాలో అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అందుకే జర్మనీ, జపనీస్ భాషలను నేర్చుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చు అని రేవంత్ అన్నారు. గుజరాత్ సీఎం గా ఉన్నప్పుడు అభివృద్ధి విషయంలో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని గుర్తు చేశారు. కానీ ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధికి సహకరించడం లేదన్నారు.

రీజనల్ రింగ్ రోడ్డుకు టెండర్లు పిలిచే సమయానికి కేంద్రం అనుమతులను అడ్డుకుందన్నారు. ఇది నార్త్ వర్సెస్ సౌత్ కాదు.. ఇది గుజరాత్ వర్సెస్ మొత్తం దేశం అన్నట్లుగా ఉందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఉత్తర్ ప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మోదీ... నిధులు మాత్రం గుజరాత్ కు తరలించుకు వెళుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. డీలిమిటేషన్ విషయంలో జనాభాప్రాతిపదికన సీట్లు పెంచితే పెద్ద రాష్ట్రాలకు ఎక్కువ మేలు జరుగుతుంది. చిన్న రాష్ట్రాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మేం హరహర మహాదేవ్ అని అంటే బీజేపీకి నచ్చడంలేదని, వారు జై శ్రీరామ్ అనడానికే మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.

మేం పేదల వైపు ఉంటే బీజేపీ సంపన్నుల వైపు ఉందని తెలిపారు. పేదల ఓటు హక్కును తొలగించడానికే సర్ ను తీసుకొచ్చారు. బ్రిటిషర్స్ సైమన్ కమిషన్ తీసుకొచ్చినట్లుగా మోదీ ఎలక్షన్ కమిషన్ ను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. 2029 ఎన్నికల కోసం దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారన్నారు. దేశంలో జనాభా తగ్గకుండా ఓట్లు మాత్రమే ఎలా తగ్గుతాయి?

అని ప్రశ్నించారు. తనకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లు తొలగించాలని మోదీ ప్రయత్నిస్తున్నారని సీఎం అన్నారు. మొత్తం దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించాలని చూస్తున్నారని వివరించారు.

మొత్తం అధికారాలు ఢిల్లీలో ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ కు ఇచ్చారని.. మరి బి ఎల్ఏ, బీఎల్వో లు లు, కలెక్టర్స్ ఎందుకు అని ప్రశ్నించారు. సైమన్ గో బ్యాక్ అని నినదించి దేశమంతా ఏకమైనట్లు.. సర్ గో బ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావలసిన సమయం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## యువత సృజనాత్మకతకు బతుకమ్మ ఛాలెంజ్ వేదిక.. ఇన్ఫ్లుయెన్సర్లకు ప్రత్యేక పిలుపు

**యువ ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం.. ప్రభుత్వ పథకాలు, తెలంగాణ సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇన్ఫ్లుయెన్సర్లదే కీలక పాత్ర**



**హైదరాబాద్, త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 28:**

బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026లో భాగంగా ఇన్ఫ్లుయెన్సర్ల సమావేశం సోమవారం ఎఫ్‌డీసీ కార్యాలయంలో విజయవంతంగా జరిగింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ముకుంద రెడ్డి, ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు ఆధ్వర్యంలో, ఇన్ఫ్లుయెన్సర్ జీలా అనిల్ సమన్వయంతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ లక్ష్యాలు, పోటీ విధివిధానాలు, వివిధ విభాగాలు, పాల్గొనే విధానం తదితర అంశాలను ఇన్ఫ్లుయెన్సర్లకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం యువ కళాకారులు, కంటెంట్ క్రియేటర్లు, ఫిల్మ్ మేకర్లను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఇన్ఫ్లుయెన్సర్లు విస్తృతంగా భాగస్వాములు కావాలని సూచించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, బతుకమ్మ పండుగ విశిష్టతతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా పాలనకు సంబంధించిన సమాచారాన్ని సృజనాత్మక డిజిటల్ కంటెంట్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇన్ఫ్లుయెన్సర్లు కీలక పాత్ర పోషించగలరని సమావేశంలో పేర్కొన్నారు. ఇన్ఫ్లుయెన్సర్ల విభాగంలో తెలంగాణ ప్రభుత్వ పథకాలు, ప్రజా పాలనపై రీల్స్, డిజిటల్ స్టోరీటెల్లింగ్ ద్వారా కంటెంట్ రూపొందించేందుకు అవకాశం కల్పించారు. యువ ఫిల్మ్ మేకర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా. మామిడి హరికృష్ణ, సినీ నటుడు రచ్చ రవి, అనిల్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోరం ఫర్ కాన్స్టిట్యూషనల్ డెమోక్రసీ' ఆవిర్భావం



**హైదరాబాద్, త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 28:**

రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజకీయ విలువల పరిరక్షణే ధ్యేయంగా విద్యావేత్తలు, రిటైర్డ్ అధికారులు, న్యాయకోవిదులు, జర్నలిస్టులతో కూడిన 'ఫోరం ఫర్ కాన్సిట్యూషనల్ డెమోక్రసీ' వేదిక హైదరాబాద్లో సోమవారం అధికారికంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫోరం కన్వీనర్గా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ కె.రామచంద్రమూర్తిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రమూర్తి మాట్లాడుతూ,

భిన్న రంగాకు చెందిన నిపుణులు, మేధావులు, రిటైర్డ్ న్యాయమూర్తులు, ఐఏఎస్ అధికారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఒకే వేదికపైకి రావడం దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ లోనే సాధ్యమైందని అన్నారు. దేశంలో రాజ్యాంగ సంస్థల అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో, రాజ్యాంగ బద్ధ పాలన కోసం పౌర సమాజం గొంతు విప్పాల్సిన అవసరం వచ్చిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, విశ్వవిద్యాలయాల స్వేచ్ఛ, ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ వంటి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి తరుణంలో పౌర సమాజం మౌనంగా ఉంటే రాబోయే తరాలయు తీవ్ర అన్యాయం చేసినట్లవుతుందని, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవడానికి పౌరులంతా గొంతు విప్పాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందన్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ జి. హరగోపాల్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, రిటైర్డ్ ఐఏఎస్ ఎం.వి.రెడ్డి, సీనియర్ అడ్వకేట్ జ్యోతి కిరణ్, సామాజికవేత్త డాక్టర్ గాదె గోపాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ విరహత్ అలీ, బత్తిని దీప్తి తదితరులు మాట్లాడుతూ... భయం, పక్షపాతం, లేకుండా సామాజిక, రాజకీయ అంశాలపై స్వేచ్ఛగా చర్చించి, ప్రభుత్వాల తప్పుడు విధానాలను ప్రశ్నించడం, అప్రమత్తం చేయడమే లక్ష్యంగా వేదిక పనిచేస్తుందన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత కలిగిన పౌరులందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని వేదిక సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## ఆక్వా వ్యర్థాల నుంచి వచ్చే అనర్థాల నివారణకు చర్యలు

**-ప్రాసెసింగ్ యూనిట్లలో పర్యావరణ ప్రమాణాల అమలుకు ప్రత్యేక పర్యవేక్షణ**
**-రాష్ట్రంలో జల వనరుల పరిరక్షణకు చర్యలు ముమ్మరం**
**-శుద్ధి చేయని వ్యర్థాలతో నదులు, కాలువలు, భూగర్భ జలాల నాణ్యతకు దెబ్బ**
**-మత్స్య సంపద, వ్యవసాయంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు**
**-నిర్దేశిత ప్రమాణాలు పాటించని యూనిట్లపై నియంత్రణ చర్యలు**
**-ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**



**అమరావతి, త్రినేత్ న్యూస్, సెప్టంబర్ 28 :**

ఆక్వా వ్యర్థాల కారణంగా ఉత్పన్నమయ్యే అనర్థాల నుంచి జలవనరులను పరిరక్షించే విధంగా నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆక్వా ప్రాసెసింగ్, ఆక్వా ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు నిర్దేశిత పర్యావరణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. జల వనరుల పరిరక్షణ, కాలుష్య నివారణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. శుద్ధి చేయని ఆక్వా వ్యర్థాల్లో పరిమితికి మించి హానికారక రసాయనాలు ఉండడం వల్ల నదులు, కాలువలు, సాగర సంగమ ప్రాంతాలతోపాటు భూగర్భ జలాలు కూడా కాలుష్య బారినపడి, అది ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బ తీస్తుందని తెలిపారు. ఆక్వా ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి వెలువడుతున్న కాలుష్య ప్రభావం, నివారణ చర్యలపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 119 ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, 12 ఆక్వా ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయని, ఉప ముఖ్యమంత్రివర్యుల సూచనల మేరకు ఈ యూనిట్లలో పర్యావరణ ప్రమాణాల అమలును నిర్ధారించేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు, నమూనాల సేకరణ, పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఏపీపీసీబీ అధికారులు పవన్ కళ్యాణ్ వివరించారు. 82 యూనిట్ల నుంచి నమూనాలు సేకరించగా, కొన్నింటిలో పీహెచ్ లెవల్స్, నీటిపై తేలియాడే ఘన వ్యర్థాలు, బీఓడీ వంటి కీలక ప్రమాణాల్లో మార్పులు గుర్తించారు. పర్యావరణ ప్రమాణాలు పాటించని 10 యూనిట్లకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు, వివరణ ఇచ్చేందుకు, దిద్దుబాటు చర్యలకు రెండు వారాల గడువు ఇచ్చినట్టు తెలిపారు.

నిరంతరాయంగా ఉల్లంఘనలకు పాల్పడే యూనిట్లపై పర్యావరణ చట్టాల మేరకు నియంత్రణ చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "కాలుష్యాన్ని మూలంలోనే గుర్తించి, నివారించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి విడుదలయ్యే వ్యర్థ జలాలు నదులు, కాలువలు, చెరువులు, సాగర సంగమ ప్రాంతాలు, భూగర్భ జలాలతో పాటు ఇతర జల వనరులపై ప్రతికూల ప్రభావం చూపకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. వ్యర్థ జలాల్లో బీఓడీ స్థాయిలు అధికంగా ఉంటే నీటిలో కరిగిన ఆక్సిజన్ శాతం తగ్గి జలచర జీవ వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా మత్స్య సంపదపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అలాగే టీఎస్-ఎస్ (యూూ) స్థాయిలు పెరగడం వల్ల నీటి నాణ్యత క్షీణించి, జలచర జీవుల ఆవాసాలు ప్రభావితమవుతాయి. అసాధారణ పీహెచ్ స్థాయిలు కూడా జలచర జీవులపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. నీటి నాణ్యత క్షీణించడం వల్ల మత్స్య సంపద, వ్యవసాయం, పశుపోషణతోపాటు నీటి వనరులపై ఆధారపడిన జీవనోపాధులు దెబ్బతినే ప్రమాదం ఉంది. జల వనరుల వినియోగ సామర్థ్యంపై ప్రభావం పడి ప్రజారోగ్యానికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఆక్వా ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లలో క్రమం తప్పకుండా నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించడం ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించి నివారించే దిశగా చర్యలు చేపట్టాలని, యూనిట్లకు దిద్దుబాటుకు అవకాశం కల్పిస్తూ, ఉల్లంఘనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆక్వా యూనిట్లు పర్యావరణ ప్రమాణాలు సమర్థవంతంగా పాటించేలా చేయడమే లక్ష్యమ"ని స్పష్టం చేశారు.

## చిన్న సినిమాలను తొక్కిపెడితే ఊరుకోం: 'ఓ అందాల రాక్షసీ' హీరో షిరాజ్ మెహదీ ఆగ్రహం





హైదరాబాద్:తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న సినిమాల పట్ల వివక్ష తీవ్రస్థాయికి చేరిందని, కష్టపడి నిర్మించిన చిత్రాలకు థియేటర్లు ఇవ్వకుండా ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లను నాశనం చేస్తున్నారని 'ఓ అందాల రాక్షసీ' మూవీ మేకర్, హీరో షిరాజ్ మెహదీ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరి సహకారంతో, మంచి సాంకేతిక నిపుణులతో ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించానని, అయితే ఈ సినిమాను సరిగ్గా థియేటర్లలో విడుదల చేస్తే రికార్డులు బద్దలవుతాయని ధీమా వ్యక్తం చేశారు. సినిమా థియేటర్ల కేటాయింపులో ఎదురవుతున్న అన్యాయంపై ఇప్పటికే 40 కి పైగా ప్రెస్ మీట్లు, 50 ఇంటర్వ్యూలు ఇచ్చినట్లు తెలిపారు.

**"క్యూబ్, యుఎఫ్ఒలు దోపిడీ చేస్తున్నాయి"**

సెన్సార్ నిబంధనలు, ఏడీసీసీ ప్రాసెస్ పేరుతో చిన్న నిర్మాతల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని షిరాజ్ ఆరోపించారు. క్యూబ్, యుఎఫ్ఒ డిజిటల్ ప్రొవైడర్లు వారానికి రూ. 2,000 లో చేసే పనికి ప్రతి థియేటర్ నుండి రూ. 10 వేల నుండి ?12 వేల వరకు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ విధానం వల్ల చిన్న నిర్మాతలు కోలుకోలేని విధంగా నష్టపోతున్నారని తెలిపారు.

ఫిల్మ్ ఛాంబర్ తీరుపై మండిపాటు

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ చిన్న ప్రొడ్యూసర్లకు, డైరెక్టర్లకు అండగా నిలవకపోగా, నల్లుల లాగా నలిపేస్తోందని ధ్వజమెత్తారు. ఐనాక్స్, పివిఆర్, ఏషియన్ ఫిల్మ్స్ వంటి ప్రముఖ మల్టీప్లెక్స్ కాంప్లెక్స్‌లు మొదట థియేటర్లు ఇస్తామని చెప్పి, చివర్లో హ్యాండ్ ఇచ్చారని, దీనిపై చట్టపరంగా నోటీసులు ఇచ్చామని, హైకోర్టు నుండి సమన్లు కూడా వెళ్లాయని పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి**

సినిమా పరిశ్రమలో సాగుతున్న ఈ మాఫియా పోకడలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని, చిన్న సినిమాలకు తగిన రక్షణ కల్పించాలని వేడుకున్నారు. పరిశ్రమలో పనిచేసే డ్రైవర్లు, మేకప్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, జూనియర్ ఆర్టిస్టుల సంక్షేమం కోసం హెల్త్ ఇన్సూరెన్స్ వంటి చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు బెదిరింపులు వచ్చినా, ప్రాణాలు పోయినా సరే చిన్న సినిమాల హక్కుల కోసం తన పోరాటం ఆగదని, 100 ప్రెస్ మీట్లు, ర్యాలీలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అంతిమంగా ఈ యుద్ధంలో విజయం సాధించి తీరుతానని, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు 'ఓ అందాల రాక్షసీ' చిత్రాన్ని తీసుకొస్తానని ఆయన స్పష్టం చేశారు.

'ఓ అందాల రాక్షసీ' చిత్రానికి థియేటర్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని, పరిశ్రమలోని పెద్దల వైఖరి వల్ల చిన్న సినిమాలు, చిన్న నిర్మాతలు దారుణంగా దెబ్బతింటున్నారని పలువురు సినీ, న్యాయ, రక్షణ రంగాల ప్రముఖులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న చిత్ర పరిశ్రమను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**చిన్న ప్రొడ్యూసర్లను బలితీసుకుంటున్నారు: ప్రొడ్యూసర్ అహ్మద్**

సమావేశంలో ప్రొడ్యూసర్ అహ్మద్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. "పరిశ్రమలో చిన్న సినిమాలకు, చిన్న ప్రొడ్యూసర్లకు కనీస గౌరవం, అవకాశాలు దక్కడం లేదు. ఎంతో శ్రమించి, కోట్ల రూపాయలు వెచ్చించి తీసిన సినిమాలను థియేటర్లు ఇవ్వకుండా తొక్కిపెడుతూ ప్రొడ్యూసర్లను పూర్తిగా చంపేస్తున్నారు. ఈ రకమైన దోపిడీ వ్యవస్థ మారకపోతే చిన్న నిర్మాతలు తీవ్రంగా నష్టపోతారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

మంచి సినిమాను బతికించండి: జబర్దస్త్ పార్థు

జబర్దస్త్ పార్థు మాట్లాడుతూ.. "కంటెంట్ ఉన్న ఇంత మంచి సినిమాకు థియేటర్లు ఇవ్వకపోవడం నిజంగా విచారకరం. కష్టపడి తీసిన ఇలాంటి మంచి సినిమాలను ప్రేక్షకుల ముందుకు రాకుండా అడ్డుకోకండి. పరిశ్రమ నిలబడాలంటే ఇలాంటి చిన్న సినిమాలను ప్రోత్సహించి బతికించాలి" అని కోరారు.

**ఫిలిం ఛాంబర్ స్పందించాలి.. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి:**

**రిటైర్డ్ ACP లక్ష్మణ్**

రిటైర్డ్ACP లక్ష్మణ్ మాట్లాడుతూ.. "ఒక చిన్న సినిమాను తొక్కిపేస్తే దాని వెనుక ఉన్న ఎన్నో కుటుంబాలు రోడ్డున పడతాయి. 'ఓ అందాల రాక్షసీ' సినిమా చాలా బాగుంది. ఇలాంటి చిత్రాలకు ఫిల్మ్ ఛాంబర్ పెద్దలు పూర్తిస్థాయిలో సపోర్ట్ చేయాలి. ఈ సమస్యలన్నింటినీ అందరూ కలిసికట్టుగా ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చి సినిమాటోగ్రఫీ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని సూచిస్తున్నాను" అని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న శైలజ కూడా చిత్రబృందానికి తన పూర్తి మద్దతు తెలిపారు.

ఇండస్ట్రీలో 80% మాఫియా ఉంది.. అవగాహన లేకుండా రావద్దు: హైకోర్టు అడ్వకేట్, ప్రొడ్యూసర్ ఆర్.వి. రెడ్డి

హైకోర్టు అడ్వకేట్, ప్రొడ్యూసర్ ఆర్.వి. రెడ్డి ఇండస్ట్రీలోని లోసుగులను, తన అనుభవాలను వివరిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినీ పెద్దలు డబ్బులు తీసుకుని 200 థియేటర్లు ఇస్తామని చెప్పి కేవలం 60 థియేటర్లలోనే విడుదల చేయడంతో మేం రూ. 10 కోట్లు నష్టపోయాం. ఇండస్ట్రీ గురించి పూర్తిగా తెలుసుకోకుండా గుడ్డిగా రావడం మా లాంటి వారి తప్పే. కొత్తగా వచ్చే ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు ఇండస్ట్రీ పరిస్థితులు తెలుసుకోకుండా బ్లైండ్‌గా రాకండి."

"ఈరోజు సినీ పరిశ్రమలో 80% మాఫియా ఏలుతోంది. కష్టపడి సంపాదించిన సొమ్మును దోచుకుంటున్నారు. అసలు ఇండస్ట్రీలో ఏం జరుగుతోంది? సినిమాకు ఎందుకు పెట్టుబడి పెడుతున్నారు? అనేది ముందుగా తెలుసుకోండి. ఈ రోజుల్లో రూ. 50 లక్షలు, కోటి రూపాయలతో సినిమా తీస్తామని చెప్పి చాలామంది మభ్యపెడతారు. కానీ థియేటర్లలో పెద్ద సినిమాగా రాణించాలంటే కనీసం ?50 కోట్లు లేనిదే కుదరని పరిస్థితి ఏర్పడింది. డైరెక్షన్, ప్రొడక్షన్, మెయిన్‌గా డిస్ట్రిబ్యూషన్ దగ్గరే అసలు ప్రాబ్లమ్ వస్తుంది. మనకు ఇండస్ట్రీ బేసిక్స్ తెలియకపోవడం వల్లే ఇదంతా జరుగుతోంది. అయితే కొత్త డైరెక్టర్లు మోసం చేయాలనుకోరు, వారు ఎలాగైనా ఎదగాలని కష్టపడతారు. కాబట్టి ప్రొడ్యూసర్లు ఇండస్ట్రీ మార్కెట్‌పై అవగాహన పెంచుకుని అడుగులు వేయాలి" అని ఆర్.వి. రెడ్డి హితవు పలికారు.

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల తరహాలోనే నవరాత్రి బ్రహ్మోత్సవాలను మరింత విజయవంతం చేయాలి

## బ్రహ్మోత్సవాలలో టీటీడీ ఏర్పాట్లపై 95% పైగా సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు

**టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి**



**తిరుమల, త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 28:**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని నవరాత్రి బ్రహ్మోత్సవాలను మరింత విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి. హెచ్.వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు.

తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం నవరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆయన టీటీడీ జేఈవో ప్రభల గోపీనాథ్, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, ఈ ఏడాది అధికమాసం కారణంగా రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని, సాలకట్ల బ్రహ్మోత్సవాలు పూర్తయిన నేపథ్యంలో కేవలం 17 రోజుల వ్యవధిలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో వివిధ విభాగాల పనితీరుపై సేకరించిన ఫీడ్‌బ్యాక్, చెక్‌లిస్ట్‌లను విభాగాల వారీగా సమీక్షించి, ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దడంతోపాటు మరింత మెరుగైన సమన్వయం కోసం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వచ్చిన ఫీడ్‌బ్యాక్‌లో అన్నప్రసాదం, విద్యుత్ అలంకరణ, పుష్పాలంకరణతోపాటు పలు విభాగాల్లో 95 నుంచి 98 శాతం వరకు సంతృప్తి వ్యక్తమైనట్లు తెలిపారు. ఇదే అనుభవంతో నవరాత్రి బ్రహ్మోత్సవాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలకు పూర్తిస్థాయిలో సెలవులు ఉండటం వల్ల గత బ్రహ్మోత్సవాలతో పోలిస్తే మరింత మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల భక్తుల సంఖ్యను ప్రాతిపదికగా తీసుకుని అదనంగా సుమారు 20 శాతం భక్తుల రాకను అంచనా వేస్తూ అన్నప్రసాదం, అవసరమైన సామగ్రి, ప్రొక్యూర్‌మెంట్, స్టాకింగ్, రవాణా, లాజిస్టిక్స్ తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

**సామాన్య భక్తులకు ప్రాధాన్యం**

సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ దర్శన సమయాలను తగ్గించేందుకు చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని అదనపు ఈవో తెలిపారు.

సాలకట్ల బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజులలో రోజుకు సగటున సుమారు 73 వేల మంది భక్తులు మూలమూర్తి దర్శనం చేసుకున్నారని, అయినప్పటికీ సరైన ప్రణాళికతో దర్శనానికి వేచి ఉండే సమయాన్ని చాలా వరకు తగ్గించగలిగామని చెప్పారు. సాధారణంగా 5 నుంచి 8 గంటలు, గరిష్టంగా 10 గంటలలోపు దర్శనం పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

సామాన్య భక్తుల సర్వదర్శనానికి ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు వీఐపీ, ప్రివిలేజ్ దర్శనాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న పిల్లలు, శ్రీవాణి, ఎస్ఈడీ తదితర దర్శనాల విషయంలో అవసరమైన నియంత్రణలు చేపట్టినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి కొన్ని దర్శనాలను తగ్గించడం లేదా రద్దు చేయడం ద్వారా సర్వదర్శన భక్తులకు వేచి ఉండే సమయాన్ని తగ్గించే విధానాన్ని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లోనూ కొనసాగించనున్నట్లు చెప్పారు. మూలమూర్తి దర్శనంతోపాటు వాహనసేవలను కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వీక్షించే అవకాశం కల్పించేందుకు రెండింటినీ సమన్వయం చేస్తూ మ్యాన్‌పవర్, ఇతర వనరులను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు.

**భద్రత, వర్షాలపై ప్రత్యేక దృష్టి**

జిల్లా పోలీసు యంత్రాంగంతో మరోసారి సమన్వయ సమావేశం నిర్వహించి భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్ఠం చేయనున్నట్లు తెలిపారు. టీటీడీ విజిలెన్స్ విభాగం ద్వారా ఊరేగింపులు, వాహనసేవల నిర్వహణను మరింత క్రమబద్ధీకరించి, నిర్ణీత టైమ్‌లైన్ ప్రకారం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చోట్ల ఎన్‌డీఆర్ఎఫ్ సేవలను వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అక్టోబర్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వర్షాల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా సమగ్ర ప్రణాళికలో చేర్చినట్లు తెలిపారు.

**ఎస్వీబీసీ ప్రసారాలు, సాంస్కృతిక కార్యక్రమాలపై సమీక్ష**

నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలతోపాటు ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాదనీరాజనం కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా విభాగాల అధికారులతో అంశాల వారీగా చర్చించినట్లు తెలిపారు. ప్రతి విభాగం తమ అవసరాలు, సమస్యలు, గత బ్రహ్మోత్సవాల అనుభవాలు, తదుపరి ఉత్సవాల్లో చేయాల్సిన మెరుగుదలలను సమావేశంలో వివరించిందని, వాటిపై చర్చించి సమన్వయంతో పనిచేసేలా ఏకాభిప్రాయం సాధించినట్లు చెప్పారు.

**భక్తులు టీటీడీ సమాచారాన్ని అనుసరించాలి**

తిరుమలలో భక్తుల సంఖ్య, వాహనాల రాక, పార్కింగ్, అన్నప్రసాదం, భద్రత తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని టీటీడీ ఎప్పటికప్పుడు అధికారిక సమాచారాన్ని విడుదల చేస్తుందని అదనపు ఈవో తెలిపారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్ తదితర అధికారిక వేదికల ద్వారా అందించే సమాచారాన్ని భక్తులు తప్పనిసరిగా అనుసరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారిక సమాచారానికి అనుగుణంగా భక్తులు తమ ప్రయాణాన్ని, దర్శన ప్రణాళికను రూపొందించుకుంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా శ్రీవారి దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

భక్తుల సౌకర్యం, భద్రత, ఆధ్యాత్మిక వాతావరణానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని విభాగాలు టీమ్‌వర్క్‌తో పనిచేసి నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టీటీడీలోని వివిధ విభాగాల అధికారులు, పోలీసు అధికారులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఈషా సింగ్ వెండి పతకం సాధించడం తెలంగాణ కి గర్వ కారణం

## -సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**
జపాన్‌లో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి  శుభాకాంక్షలు తెలిపారు. ఐదుసార్లు షూట్‌ఆఫ్స్‌లో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని, స్వల్ప తేడాతో బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి  క్రీడాలోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకొని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ కీర్తిని చాటాలని ఆకాంక్షించారు.

## ఓ బి సి మోర్చ  జిల్లా ఉపాధ్యక్షునిగా శీలం శివలింగం నియామకం.



**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**
బన్సాలాల్పేట డివిజన్ కి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు శీలం శివలింగం  ను సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బి జె పి ఓ బి సి మోర్చ ఉపాధ్యక్షునిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గుండగోని భారత్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భారత్ గౌడ్ మాట్లాడుతూ...పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలకు కట్టుబడి నైతిక విలువలు, నిజాయితీ,నిబద్ధత,క్రమశిక్షణ, చిత్తశుద్ధితో పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పార్టీ తనపైఉన్నవిశ్వాసంతోఅప్పగించినబాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,ప్రజల సంక్షేమాని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లతానికి విస్తృతంగా ప్రయత్నం చేస్తూనే,పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని శివలింగం తెలియజేశారు.

## ‘అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్’కు భారత్‌లో భారీ స్పందన - వరల్డ్‌వైడ్ కలెక్షన్స్‌లో 5వ స్థానంలో ఇండియా



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**
మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ (MCU) అభిమానులు మరోసారి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రస్సో బ్రదర్స్ దర్శకత్వం వహించిన బ్లాక్‌బస్టర్ చిత్రం ‘అవెంజర్స్: ఎండ్‌గేమ్’ రీ-రిలీజ్ అయిన ‘అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్’కు భారత్‌లో భారీ స్పందన లభించింది. బాక్సాఫీస్ మోజో ప్రకారం, ‘అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్’ ప్రపంచవ్యాప్తంగా తొలి వారాంతంలో సుమారు 86 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. ఇందులో ఉత్తర అమెరికాలో 26 మిలియన్ డాలర్లు, అంతర్జాతీయ మార్కెట్లలో 60 మిలియన్ డాలర్లు కలెక్ట్ చేసింది. దీంతో థియేట్రికల్ రీ-రిలీజ్‌లలో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన చిత్రాల్లో ఇది రెండో స్థానంలో నిలిచింది.
ఈ చిత్రానికి భారత్ కూడా భారీగా సహకరించింది. తొలి వారాంతంలో ఇండియాలో సుమారు 2.8 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.25 కోట్లు) గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు అంచనా. దీంతో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కలెక్షన్స్ అందించిన మార్కెట్లలో భారత్ 5వ స్థానంలో నిలిచింది. భారత్ కంటే ముందు అమెరికా 26 మిలియన్ డాలర్లు, చైనా 13.5 మిలియన్ డాలర్లు, యూకే 5.4 మిలియన్ డాలర్లు, మెక్సికో 4.3 మిలియన్ డాలర్లతో ఉన్నాయి.
ముంబై, ఢిల్లీ చీజ=, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో మార్వెల్ అభిమానులు మరోసారి థియేటర్లకు క్యూ కట్టారు. ముఖ్యంగా కెప్టెన్ అమెరికా చెప్పే “ాజవఅస్త్రవతీం, ాంంవఎఎ్రీవ!” సన్నివేశంతో పాటు ఐరన్ మ్యాన్ త్యాగం వంటి ఎమోషనల్ సీన్లను బిగ్ స్క్రీన్‌పై మరోసారి చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు.
‘అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్’ ప్రస్తుతం భారత్‌లో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సినిమాను IMAXతో పాటు మార్వెల్ స్టూడియోస్ అందిస్తున్న కొత్త ప్రీమియం లార్జ్ ఫార్మాట్ INFINITY VISIONలో కూడా వీక్షించవచ్చు. ఈ స్పెషల్ ప్రెజెంటేషన్‌లో ‘అవెంజర్స్: డూమ్స్‌డే’కు కనెక్ట్ అయ్యే అదనపు సన్నివేశాలు కూడా ఉన్నాయి. ‘అవెంజర్స్: డూమ్స్‌డే’ 2026 డిసెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

## “రణబాలి” - నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్ డాక్యుమెంటరీ సిరీస్ ఫస్ట్ ఎపిసోడ్  ‘ది ఫెమైన్ వి ఫర్ గాట్’ విడుదల







**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**
విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ “రణబాలి”. ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై “రణబాలి” సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా “రణబాలి” సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.
“రణబాలి” నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్ పేరుతో రూపొందించిన 4 ఎపిసోడ్స్ డాక్యుమెంటరీ సిరీస్ లో ఫస్ట్ ఎపిసోడ్ ‘ది ఫెమైన్ వి ఫర్ గాట్’ ఈ రోజు స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ఈ ఎపిసోడ్ లో 1876 - 78 మధ్య కాలంలో బ్రిటీషర్స్ సృష్టించిన కరువు కోటి మంది భారతీయుల ప్రాణాలు తీసిన విషాధ ఘటనను వెల్లడించారు. భారతీయులు ఆకలితో చనిపోతుంటే, బ్రిటీషర్లు తమ దేశానికి టన్నుల కొద్దీ ధాన్యం ఎలా తరలించారో చూపించారు. 150 ఏళ్ల ఈ చరిత్రను రీసెర్చ్ చేసి ఈ సినిమాగా రూపొందించారు. ఈ భారీ ప్రయత్నాన్ని హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రశ్మిక, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ తెలిపారు.
డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ మాట్లాడుతూ - మేము బ్రిటీషర్స్, వారి సామ్రాజ్య చరిత్ర గురించి వందలాది చిత్రాల చూశాం. ఎక్కడా కరువు గురించి వాళ్లు పేర్కొనలేదు. హిస్టరీలో 1976 - 78 మధ్య కాలంలో ది గ్రేట్ మద్రాస్ కరువు ఏర్పడింది అని ఉంది. ఈ రెండేళ్ల కాలంలో కరువు కారణంగా కోటి మంది భారతీయులు చనిపోయారు. ఆ కాలంలో భారతీయుల మొత్తం జనాభా 25-30 కోట్లుగా ఉండేది. వారిలో కోటి మంది చనిపోవడం అంటే ఎంత విషాధమో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటన గురించి తెలుసుకునేందుకు లోతైన పరిశోధన చేశాం. కలెక్టర్ ఆఫీస్ లకు, లైబ్రరీలకు, పాత లైబ్రరీలకు వెళ్లి ఎన్నో పుస్తకాలను, గెజిట్ లను పరిశీలించాం. అన్నారు
హీరోయిన్ రశ్మిక మందన్న మాట్లాడుతూ - ఈ కరువు ఘటన గురించి విన్నప్పుడు చాలా బాధగా అనిపించింది. వారు చేసిన త్యాగాలను, పడిన బాధను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాను. చరిత్రలో ఏం జరిగిందో తెలుసుకున్నాను. ఇలాంటి గొప్ప చిత్రంలో నటించే అవకాశం అరుదుగా వస్తుంటుంది. అన్నారు.
హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - ఈ కరువు కాలంలో మన భారతీయులు ఆకలితో చనిపోతుంటే, మరోవైపు బ్రిటీషర్స్ లక్షలాది టన్నుల ధాన్యం బ్రిటన్ కు, వారు యుద్ధాలు చేస్తున్న ప్రాంతాలకు తరలించేవారు. 150 ఏళ్ల క్రితం ఈ ఘోర ఘటన జరిగింది. ఆకలితో అలమటిస్తూనే బ్రిటీషర్స్ కోసం ప్రజలు ధాన్యం మోసేవారు. ఇది ఒకప్పుడు నిజంగా జరిగిందనే వాస్తవాన్ని గుర్తుపెట్టుకుంటూ ఒక మంచి స్టోరీని తెరకెక్కించాం. ఆ కరువు కాలంలో అమరులైన ప్రజలకు నివాళిగా ఈ మూవీని రూపొందించాం. అన్నారు.
ఈ నెల 30న సెకండ్ ఎపిసోడ్ ‘ది హిస్టరీ వి ఫర్ గాట్’, అక్టోబర్ 2న మూడో ఎపిసోడ్ ‘ది మెన్ వి ఫర్ గాట్’ స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. నాలుగో ఎపిసోడ్ ‘ది లాస్ట్ లోడ్’ స్ట్రీమింగ్ డేట్ ను త్వరలో ప్రకటించనున్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## మహిళా సంఘాలకు 1.20 కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు చెక్కు అందజేత



**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**
బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ముషీరాబాద్ లోని బాగ్ లింగంపల్లి వార్డ్ 163 వద్ద 1.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఎస్డబ్ల్యూడీ డ్రెయిన్ సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసీ మున్సిపల్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ , ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ క్యాంటీన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు.
హైదరాబాద్ నగరంలో ప్రతిరోజూ కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే పేద, సామాన్య ప్రజలకు కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు ఆర్థిక వృద్ధి సాధించడానికి వారి చేత ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ శాశ్వత నిర్మాణాలతో, అన్ని సౌకర్యాలతో క్యాంటీన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం సమీపంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నదే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని మహిళలు కూడా పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలని మంత్రి కోరారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు గతంలో రూ.5 లక్షల వరకు అందించిన వడ్డీలేని రుణ పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచిందని వివరించారు.
గత మూడు సంవత్సరాలుగా వడ్డీలేని రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందని చెప్పారు.
మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ క్యాంటీన్లు నిర్వహించడంతో పాటు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు.
గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులను కూడా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే 600 బస్సులకు మహిళలను యజమానులను చేసిందని మంత్రి చెప్పారు.  పట్టణ ప్రాంతాల్లోనూ మహిళా సంఘాలకు ఈ అవకాశాలను విస్తరించాలనే ఆలోచన ఉందని మంత్రి తెలిపారు.
హైదరాబాద్ నగరంలోని మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించేందుకు అర్హత ఉన్న సంఘాలను గుర్తించి, 100 శాతం రీపేమెంట్ సామర్థ్యం ఉన్న మహిళా సంఘాలకు అవకాశం కల్పించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ని మంత్రి కోరారు .అదేవిధంగా బీసీ, మైనారిటీ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుట్టు మిషన్లను అందించే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలకు కుట్టు మిషన్లతో పాటు అవసరమైన శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. మంచి సాంకేతికత కలిగిన నాణ్యమైన కుట్టు మిషన్లను అందించేలా నిర్ణయం తీసుకున్నాం. అర్హత ఉన్న మహిళలు సెప్టెంబర్ 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళలు కేవలం కుటుంబానికి పరిమితం కాకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలి.
కుటుంబాన్ని ఆర్థికంగా నడిపించే శక్తి, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మహిళలకు రావాలన్నారు.
మహిళల ఆర్థిక సాధికారతే కుటుంబ సాధికారతకు, తద్వారా సమాజ అభివృద్ధికి పునాదని పేర్కొన్నారు.
అందుకే మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు వారికి వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు, శిక్షణ, కుట్టు మిషన్లు, క్యాంటీన్లు, బస్సులు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి అక్కచెల్లెమ్మ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని, స్వయం సమృద్ధి సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## రబీ జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ ప్రగతి

## విత్తనాల లభ్యత, సహజ వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయంలో రాష్ట్ర పురోగతిని వివరించిన అధికారులు




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**
రబీ 2026--27 సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణను జాతీయ స్థాయిలో ప్రదర్శించింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని పూసా ఎన్ఏఎస్‌సీ కాంప్లెక్స్‌లోని భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో సెప్టెంబర్ 28- 29 తేదీల్లో నిర్వహిస్తున్న రబీ 2026 జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ అధికారులు రాష్ట్ర ప్రగతిని వివరించారు.
వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి  కె. సురేంద్రమోహన్, ఐఏఎస్; వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి; ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, ఐఏఎస్‌తో పాటు వ్యవసాయ, ఉద్యానవన శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సదస్సులో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం స్వయంసమృద్ధి--పంటల వైవిధ్యీకరణ--ఉత్పత్తి వృద్ధి, సుస్థిర--వాతావరణ అనుకూల వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయం--మౌలిక సదుపాయాలు--రిస్క్ నిర్వహణ అనే మూడు ప్రధాన ఇతివృత్తాలపై రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించింది.

**పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు ప్రోత్సాహం**

రబీ 2026--27లో పప్పుధాన్యాల సాగును సుమారు లక్ష ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో 29,009 క్వింటాళ్ల ధృవీకరించిన విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. శనగ సాగు విస్తీర్ణాన్ని 15 శాతం, పెసర, మినుము సాగును చెరో 5 శాతం పెంచేలా కార్యాచరణ రూపొందించారు. జాతీయ వంటనూనెల మిషన్--నూనెగింజల కింద రబీలో 20,490 హెక్టార్లలో సాగుకు 28,680 క్వింటాళ్ల విత్తనాలను విలువ గొలుసు క్లస్టర్ల ద్వారా పంపిణీ చేయనున్నారు. గత ఏడాది ఈ కార్యక్రమం ద్వారా 40,939 మంది రైతులు లబ్ధి పొందారు. రబీ 2026--27లో 78.73 లక్షల ఎకరాల సాగుకు 18.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా, 20.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న చర్యలను కూడా సదస్సులో వివరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు పీడీ చట్టాన్ని వినియోగించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. సాథి పోర్టల్ అమలులో భాగంగా విత్తన సంచులకు క్యూఆర్ కోడ్ ట్యాగింగ్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.
సహజ వ్యవసాయం,

**వాతావరణ అనుకూలతకు ప్రాధాన్యం**

సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కింద రాష్ట్రంలో 617 క్లస్టర్లలో 77,125 మంది రైతులు భాగస్వాములయ్యారని అధికారులు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణను మరింత విస్తరించేందుకు 2026--27లో రూ.147.91 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 15 నాటికి డీబీటీ పోర్టల్‌లో రాష్ట్రాన్ని చేర్చే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రైతుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అనుసంధానం కల్పించే దిశగా రాష్ట్రంలో 617 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) ఏర్పాటయ్యాయని తెలిపారు. మద్దతు ధర సేకరణలో పీఏసీఎస్‌లతో సమానంగా ఎఫ్‌పీఓలకు అవకాశం కల్పిస్తూ జీవో ఆర్టీ నం.390 జారీ చేసినట్లు వివరించారు.
ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కింద నారాయణపేట, జోగులాంబ గద్వాల, జనగామ, నాగర్‌కర్నూల్ జిల్లాలు ఎంపికైనట్లు సదస్సు దృష్టికి తీసుకువచ్చారు.

**డిజిటల్ వ్యవసాయంలో కీలక పురోగతి**

డిజిటల్ వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో రాష్ట్రం సాధించిన పురోగతిని కూడా అధికారులు వివరించారు. రైతు రిజిస్ట్రీలో ఇప్పటివరకు 52.33 లక్షల రైతు ఐడీలు, అంటే 89 శాతం నమోదు పూర్తయిందని, 1.51 కోట్ల భూ కమతాలను రైతు రిజిస్ట్రీతో అనుసంధానించినట్లు తెలిపారు. మిగిలిన ప్రక్రియను 2026 డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.
ఎరువుల సరఫరా, విక్రయాల పర్యవేక్షణలో పారదర్శకతను పెంచేందుకు రూపొందించిన ఫెర్టిలైజర్ సేల్స్ ఫ్రేమ్‌వర్క్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌ను సెప్టెంబర్ 2 నాటికి రాష్ట్రంలోని మొత్తం 32 జిల్లాల్లో అమలు చేసినట్లు తెలిపారు. గోవా తర్వాత దేశంలో పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను అమలు చేసిన రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని వివరించారు.
రబీ 2026--27 డిజిటల్ పంటల సర్వేను 10,460 గ్రామాల్లో చేపట్టి, 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

**రైతులకు రుణ సౌకర్యం, కేంద్ర సహకారంపై దృష్టి**

రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) సంతృప్తీకరణ కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు.
రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ కార్యక్రమాలు, డిజిటల్ వ్యవస్థలు, విత్తన భద్రత, సహజ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాల్లో సాధించిన పురోగతిని కేంద్ర వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సాంకేతిక సహకారం, మార్గదర్శకత్వాన్ని కేంద్రం నుంచి కోరినట్లు అధికారులు వెల్లడించారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర తేదీల ప్రకటన.. ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు



**తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 28:**
ములుగు:
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర తేదీలను పూజారులు అధికారికంగా ప్రకటించారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే మహాజాతర నడుమ వచ్చే సంవత్సరంలో ఈ మినీ జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

**సమావేశ వివరాలు మరియు షెడ్యూల్:**

జాతర కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు మినీ జాతర తేదీలను వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు నాలుగు రోజుల పాటు మేడారం మినీ జాతర అత్యంత వైభవంగా జరగనుందని ఆయన స్పష్టం చేశారు.
ఫిబ్రవరి 17: తొలి రోజున సారలమ్మను గద్దెపైకి తీసుకువచ్చే కార్యక్రమం మరియు సంప్రదాయ పూజలతో జాతర ప్రారంభమవుతుంది.
ఫిబ్రవరి 18: రెండో రోజున వనదేవత సమ్మక్కను గద్దెపైకి ప్రతిష్ఠించనున్నారు.
ఫిబ్రవరి 19: మూడో రోజున భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకోనున్నారు.
ఫిబ్రవరి 20: నాలుగో రోజుతో మినీ జాతర ముగింపు కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా ముగియనున్నాయి.

**అధికారులకు విజ్ఞప్తి:**

మినీ జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలను కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జగ్గారావు అధికారులను కోరారు.

## శంకర నారాయణ సంపుటి లయన్స్ శతకం ఆవిష్కరణ




**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28:**
ప్రముఖ జర్నలిస్ట్ హాస్యావధాని శంకర నారాయణ రచించిన మరో శతకం లయన్స్ శతకం సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు శంకర నారాయణ ప్రముఖ దిన పత్రికలు లో జర్నలిస్ట్ గా భాధ్యతలను నిర్వహించి విశ్రాంత జీవనం లో సాహిత్య ప్రక్రియలు చేపట్టి సమాజానికి తన ఆలోచనలు అందిస్తున్నారు అని అభినందించారు లయన్స్ శతకం లో లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాల గురించి పద్య ప్రక్రియలో అందించారనీ వివ రించారు ఇప్పటికీ ఏభై శతకాలు వివిధ అంశాలు ప్రధానం గా భక్తి ఆధ్యాత్మిక విషయాలు పై రాశారు అని గుర్తు చేశారు శంకర నారాయణ సంపుటిని లాంఛనం గా ప్రముఖ దంత వైద్యులు చంద్ర కాంత్ పద్మజ దంపతులకు అంకిత మిచ్చారు డాక్టర్ చంద్ర కాంత్ మాట్లాడుతూ శంకర నారాయణ ఏ అంశం తీసుకున్నా స్పష్టత తో సులభ శైలి లో పాఠకులు కు అందించగల ప్రజ్ఞ కల వారు అని కొని యాడారు గతం లో ఆయన తమకు రెండు శతకాలు అంకితం చేసిన విషయం గుర్తు చేసుకున్నారు సెన్సార్ బోర్డు సభ్యుడు బుచ్చి రామ్ మాట్లాడుతూ శంకర నారాయణ సామాజిక అంశాలు వస్తువు గా తీసుకుని రచనలు చేయాలి అని కోరారు శంకర నారాయణ మాట్లాడుతూ తన లక్ష్యం శత శతకాలు వివిధ అంశాలు పై రాయటమే నని తెలిపారు డాక్టర్ కేతరాజు కామేశ్వర రావు అతిథిగా పాల్గొన్నారు

## సంప్రదాయ కళలను భావితరాలకు అందించాలి



**హైదరాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 28 :**
సంప్రదాయ కళలను భావితరాలకు అందించాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. వాగ్దేవి నృత్యక్షేత్ర తృతీయ వార్షికోత్సవ వేడుకలు 'నర్తన '26' పేరిట సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేరెళ్ల శారద పాల్గొని ప్రసంగించారు.



వాగ్దేవినృత్యక్షేత్రసంస్థ గత మూడు సంవత్సరాలుగా విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులనుప్రోత్సహించడంఅభినందనీయమన్నారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆపట్టుకున్నాయి. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పరిజాత నర్సింహా రెడ్డి, టెలివిజన్ కొరియోగ్రాఫర్ అమిత్ మాస్టర్, సంస్థ అధ్యక్షురాలు, దూరదర్శన్ ఆర్టిస్ట్ గురు డా. వినీల రావు, సంస్థ అధ్యక్షురాలు ఆశ్రిత, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాగ్జ్యోతి అంతర్జాతీయ నృత్యోత్సవం.. కళాకారుల ప్రదర్శనలు
## గువాహటి నుంచి గోల్‌పారా వరకు శాస్త్రీయ నృత్యాల సందడి



**అస్సాం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**
భారతీయ శాస్త్రీయ నృత్యకళలను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న 13వ ప్రాగ్జ్యోతి అంతర్జాతీయ నృత్యోత్సవం సెప్టెంబరు 25 నుంచి 28 వరకు అస్సాంలోని గువాహటి, గోల్‌పారా ప్రాంతాల్లో కొనసాగుతోంది.
ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ ప్రాంతీయ కేంద్రం సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవంలో ఒడిస్సీ వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలకు ప్రాధాన్యం కల్పించారు. నృత్యకళాకారులు, కళాభిమానులు పాల్గొంటూ భారతీయ నృత్య సంప్రదాయాల వైవిధ్యాన్ని పరిచయం చేస్తున్నారు.
సంప్రదాయ నృత్యరీతులను పరిరక్షించడం, యువ కళాకారులకు ప్రదర్శనావకాశాలు కల్పించడం ఇటువంటి ఉత్సవాల ముఖ్య ఉద్దేశం

## కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం
## ఘనంగా 'గ్లోబల్ కళారత్న' అవార్డుల ప్రదానోత్సవం




**ట్రై నెట్ న్యూస్, సెప్టెంబర్ 28, హైదరాబాద్:**
కళలు, కళాకారులను ప్రోత్సహించడంతోపాటు సమాజంలోనివివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న ప్రతిభావంతులనుగుర్తించిసత్కరించడంఅభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బాలాజీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫౌండేషన్ అండ్ గ్లోబల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, మారుతి కళావేదికలో 'బాలాజీ--లతా మంగేష్కర్ గ్లోబల్ కళారత్న' అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా తెలుగు--హిందీ సినీ సంగీత విభావరిని నిర్వహించారు. గాయకులు ఆలపించిన పాత, కొత్త సినీ గీతాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. అనంతరం కళలు, సాహిత్యం, సంగీతం, సామాజిక సేవ, విద్య, న్యాయ తదితర రంగాల్లో సేవలందిస్తున్న పలువురు ప్రముఖులకు 'గ్లోబల్ కళారత్న' అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.
సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టి. రామూజీ మాట్లాడుతూ, ప్రతిభావంతులైన కళాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతోకార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళారంగ అభివృద్ధికి తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సమాజ సేవకులు, ఉద్యోగులు, కళాకారులు తమ తమ రంగాల్లో చేస్తున్న సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.
కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ బాబూరావు, న్యూస్ ఛానల్ సీఈవో సుభాష్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు వి.హెచ్. దేవి, ఎల్ఐసీ ప్రోగ్రామర్ పద్మావతి సుభాషిణి, సామాజిక కార్యకర్త--సిటీ సివిల్ కోర్టు సూపరింటెండెంట్ పి.వి.వి. అంజలీ కుమారి, కళాకారులు, గాయకులు, సామాజిక సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కళాకారులకు అంతర్జాతీయ వేదిక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: ఢిల్లీ కళలు,**
సంస్కృతి, వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ఢిల్లీ ప్రభుత్వం, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ICCR) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా స్థానిక, యువ కళాకారులకు అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చే అవకాశాలు కల్పించనున్నారు. కళలు, సాంస్కృతిక దౌత్యం, పర్యాటక రంగం, విద్యా సంబంధిత మార్పిడులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఢిల్లీలోని కళాకారుల వివరాలతో సమగ్ర డేటాబేస్ రూపొందించే ప్రతిపాదన కూడా ఉంది.
ఢిల్లీ కళా సంపదను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని ప్రభుత్వం పేర్కొంది






## మధురంగా సాగిన తెలుగు--హిందీ సినీ సంగీత విభావరి
## ప్రముఖ కళాకారులకు ఘన సన్మానం



**ట్రై నెట్ న్యూస్, సెప్టెంబర్ 28, హైదరాబాద్:**
తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అరవింద్ ఆర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగు--హిందీ చలనచిత్ర, జానపద సినీ సంగీత విభావరి ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో గుండవరపు హనుమంతరావు కళావేదికపై జరిగిన ఈ కార్యక్రమానికి కళాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. సీనియర్ జర్నలిస్టు, గాయకుడు మధుసూదన్ మనోహర్ సంగీత సారథ్యం, వ్యాఖ్యానంలో గాయనీ గాయకులు ఆలపించిన తెలుగు, హిందీ సినీ గీతాలు ప్రేక్షకులను అలరించాయి. పాత, కొత్త చిత్రాల్లోని మధుర గీతాలతోపాటు జానపద పాటల ప్రదర్శన సభికులను ఆకట్టుకుంది. కళాకారుల గాన ప్రతిభకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా సినీ నిర్మాత డాక్టర్ గౌతమ్ రాజ్, విశిష్ట అతిథులు మాట్లాడుతూ సంగీతం మానసిక ప్రశాంతతను అందించడంతోపాటు మనుషుల మధ్య అనుబంధాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన కళాకారులకు వేదికలు కల్పిస్తూ వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.
అరవింద్ ఆర్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కట్టా రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ కళలు, కళాకారుల అభివృద్ధే లక్ష్యంగా తమ సంస్థ నిరంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులు, కళాకారులు, గాయనీ గాయకులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జక్కని అనీత, శ్యామ్ సుందర్ రెడ్డి, పలువురు సినీ, సంగీత ప్రముఖులు, కళాకారులు, గాయకులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## లడఖ్ ఉత్సవం ప్రారంభం.. సంప్రదాయ కళలు, క్రీడలకు ప్రాధాన్యం

**మూడు రోజుల వేడుకల్లో హస్తకళలు, స్థానిక వంటకాలు, జానపద నృత్యాలు**

**లేహ్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,28.**

లడఖ్ ప్రాంతపు సంస్కృతి, సంప్రదాయ జీవనశైలి, కళలు, స్థానిక వంటకాలను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో లడఖ్ ఫెస్టివల్ 2026 ప్రారంభమైంది. సెప్టెంబరు 27న లేహ్‌లోని పోలో గ్రౌండ్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు.
మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో హస్తకళలు, చేనేత వస్తువుల ప్రదర్శనలు, సంప్రదాయ విలువిద్య, మాస్క్ డ్యాన్స్, స్థానిక వంటకాలు, గుర్రపు పోలో వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఖగోళ పరిశీలన, నక్షత్ర వీక్షణ, ఫొటో ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు.
లడఖ్ ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం ఈ ఉత్సవ ప్రధాన ఉద్దేశం












Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136